తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
12 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 176
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ,
2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని కేంద్ర సెన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించుకోబోతున్నామన్నారు. అలాగే, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడు

-మిగతా 3 లో



## గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

- ఈనెల 15, 16న జరగనున్న పరీక్షలు
- హాల్‌టికెట్ల జారీలో ప్రత్యేక చర్యలు
- జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్ల కేటాయింపు

హైదరాబాద్,
గ్రూప్- 2 పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాట్లు సిద్ధం చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగే ఈ పరీక్షల కోసం సెంటర్ల వద్ద పకడ్బందీ చర్యలను చేపట్టనుంది. మరోవైపు ఇప్పటికే హాల్ టికెట్లను

-మిగతా 3 లో



## కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు

అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారు
బీఆర్ఎస్ మానసికస్థితి ఏమిటో తెలుస్తోంది
తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం
కేటీఆర్ వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు

హైదరాబాద్,
ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు వెళ్లవద్దని కేటీఆర్ తన పార్టీ ఎమ్మెల్యేలకు పిలుపునిచ్చారని, దీంతో బీఆర్ఎస్ మానసిక స్థితి ఏమిటో తెలుస్తోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు.

-మిగతా 3 లో

## రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సహాయం

మెయిన్స్ లో ఉత్తీర్ణులకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

- యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థుల సత్తా
- యూపీఎస్సీ మెయిన్స్ లో 20 మంది ఉత్తీర్ణత
- మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం రేవంత్ హామీ

హైదరాబాద్, తరంగాలు
యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్-2024 పరీక్ష ఫలితాల్లో తెలంగాణ అభ్యర్థులు సత్తా చాటారు. ఈ ఏడాది మొదటిసారిగా రాష్ట్రం నుంచి

-మిగతా 3 లో





## వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

కోర్టులను సూచించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ,
వరకట్న వేధింపుల కేసుల్లో కోర్టులు అప్రమత్తంగా ఉండాలని సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా చూడాలని చెప్పింది. భర్త తరపు వారిని ఇరికించే ధోరణులు కనిపిస్తున్న నేపథ్యంలో చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా.. అమాయక

-మిగతా 3 లో

## మోహన్ బాబు మీడియాపై దాడి..



- దాడిని నిరసిస్తూ జర్నలిస్టుల ఆందోళన
- మోహన్ బాబు బేషరుతుగా క్షమాపణ చెప్పాలి
- డిమాండ్ చేసిన టీవీ9 రజినీకాంత్
- మంచు విష్ణు ప్రధాన అనుచరుడు అరెస్ట్

హైదరాబాద్, తరంగాలు
మంచు మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఇప్పటికే ఆయన ఇంటి వద్ద భారీగా పోలీసులను మోహరించారు. మరోవైపు మోహన్ బాబు, మనోజ్, విష్ణు లైసెన్స్ -మిగతా 3 లో



## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

- రేవంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనలేదు
- చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదు
- తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు
- డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటనకు కారణం కేసీఆర్
- ఎవరో దయతోనో తెలంగాణ రాష్ట్రం రాలేదు
- తెలంగాణ ఉద్యమం, అమరులను అవమానపరుస్తున్నారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విమర్శలు

హైదరాబాద్, తరంగాలు
సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని మాజీ మంత్రి హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రేవంత్ రెడ్డి చరిత్రలో ఏ రోజు జై తెలంగాణ అనలేదుఉద్యమంలో పాల్గొనలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. సంగారెడ్డిలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన వచ్చిందంటే కారణం కేసీఆర్ అని

-మిగతా 3 లో

## కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస



- ఆడబిడ్డల నుంచి ప్రతివర్గం అరిగోస పడుతోంది
- చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారు
- ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతిపాలు
- మీ తీరు చూసి రాష్ట్ర ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు
- సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు
- రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్, తరంగాలు
చేతి గుర్తుకు ఓటేస్తే చేతగానీ ముఖ్యమంత్రిని తెలంగాణపై రుద్దారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోందని అన్నారు. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారని మండిపడ్డారు.

-మిగతా 3 లో

# ఢిల్లీల్లో దారుణంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## అధ్వాన స్థితిలో గాలిలో నాణ్యత




**న్యూఢిల్లీ, తరంగాలు**
ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ, జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ఢిల్లీలో ఈ సీజన్‌లో అత్యంత శీతల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇవాళ ఉదయం రాజధానిలో ఉష్ణోగ్రతలు 4.9 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయినట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో ప్రజలు చలికి గజగజ వణికిపోతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. చలికి తోడు ఢిల్లీలో వాయు కాలుష్యం అధ్వాన స్థితిలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. ఇవాళ ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 209గా నమోదైంది. ఆనంద్ విహార్ ప్రాంతంలో ఏక్యూఐ 218గా, అశోక్ విహార్‌లో 227, ద్వారకాలో 250, ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రాంతంలో ఏక్యూఐ లెవల్స్ 218గా నమోదయ్యాయి. ఇక ఆయా నగర్‌లో 148, బురారీ క్రాసింగ్ వద్ద 187, ఛాందినీ చౌక్ ప్రాంతంలో 181, డీటీయూలో 165గా ఏక్యూఐ నమోదైనట్లు సీపీసీబీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.

# ఉగ్రవాదుల కుట్ర భగ్నం



**శ్రీనగర్, తరంగాలు**
జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు ఉగ్రవాద కుట్రను భగ్నం చేశాయి. హంద్వారా-బారాముల్లా హైవేపై భద్రతా బలగాలు బుధశారం ఐఈడీని గుర్తించి నిర్వీర్యం చేశాయి. కుప్వారా జిల్లాలోని హంద్వారా ప్రాంతంలోని లాంగేట్ వద్ద హైవే వెంబడి అనుమానాస్పద బ్యాగ్‌ను పోలీసులు, ఆర్మీ సంయుక్త గస్తీ బృందం గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఆ తర్వాత డిస్పోజల్ టీం అక్కడికి చేరుకొని అనుమానాస్పద బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని.. ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని పేర్కొన్నారు. ఇంతకు ముందు డిసెంబర్ 9న శ్రీనగర్-బారాముల్లా జాతీయ రహదారిపై టీసీపీ పల్‌హల్లాన్ వద్ద అనుమానాస్పద బ్యాగ్ కలకలం సృష్టించింది. సమాచారం అందుకున్న వెంటనే భద్రతా బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. విచారణ అనంతరం బ్యాగ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ అమర్చినట్లు గుర్తించారు. భద్రతా బలగాలు ఐఈడీని స్వాధీనం చేసుకుని ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పికొట్టారు. అనంతరం అనుమానాస్పద వస్తువును సైన్యం ధ్వంసం చేసింది.

# అనంతపురంలో నాగుపాము హల్‌చల్



**అనంతపురం తరంగాలు**
అనంతపురం నగర శివారుల్లోని టీవీ టవర్ సమీపంలో ఓ మందుబాబు నాగుపాముతో ఆటలాడుతూ హల్‌చల్ చేశాడు. కదిరి-అనంతపురం హైవే పక్కన కూర్చొని పామును చేతిలో పట్టుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. పాము పడగ విప్పగా చేత్తో అటూ ఇటూ ఆడిస్తూ పట్టుకున్నాడు. మెడలో వేసుకుని అటూ ఇటూ తిరిగాడు. దగ్గరకు వస్తే పాము విసిరేస్తానంటూ స్థానికులను భయపెట్టాడు. అయినా ఆ పాము ఇతడిని కాటు వేయకపోవడం గమనార్హం. ఇంతలో కొంత మంది మందుబాబును మందలించి పామును సమీపంలోని చెట్లపొదల్లోకి విడిచి పెట్టేలా చేయించారు.

# తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదు

## – లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**న్యూఢిల్లీ తరంగాలు**
తెలంగాణలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు సాధ్యం కాదని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది. తెలంగాణ లో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ స్థాపనకు అవకాశం లేదని పరోక్ష్యంగా బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం లోక్ సభలో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు ముడి ఇనుము నిల్వల కేటాయింపు అంశాన్ని పెద్దపల్లి గడ్డం వంశీక ృష్ణ లేవనెత్తారు. ఈ ప్రశ్నకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రాతపూర్వక సమాధానం ఇచ్చారు. తెలంగాణలోని మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్ఎండీసీఎల్) కు ఎలాంటి ముడి ఇనుము, ఖనిజ నిల్వలు కేటాయించలేదని వెల్లడించారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వీలుగా తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు 65.20 చదరపు కిలోమీటర్ల పరిధిలో ముడి ఇనుము, ఖనిజ నిల్వల కోసం 2019లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ఉక్కు శాఖ తో పాటు ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ పరిశీలించాయని తెలిపారు. ఈ పరిశీలనలో తెలంగాణలో స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా(సెయిల్) ఆధ్వర్యంలో సమీకత స్టీల్ ప్లాంట్ సాధ్యం కాదని పరిశీలనలో స్పష్టమైందని చెప్పారు. ముడి ఇనుము, ఖనిజ ఏరియా ను రిజర్వు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను 2021లో రాష్ట్రానికి తిరిగి పంపించినట్టు సమాధానంలో స్పష్టం చేశారు. కాగా ఏపీ విభజన చట్టం -2014 లో పొందుపరిచినట్టు తెలంగాణ లో బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెస్తోన్న విషయం తెలిసిందే. ఇదే దిశలో ఏడాది క్రితం సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలిసి విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలని కోరారు. అలాగే బయ్యారం స్టీల్ ప్లాంట్ విషయాన్ని కేంద్రం దష్టికి తెచ్చారు. అయితే%ొ% ఎంపీ గడ్డం వంశీ కష్ణ అడిగిన ప్రశ్నకు మరోసారి బయ్యారం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు పై విముఖతనే చూపింది.

# ఈవీఎంలపై ఇండియా కూటమి ఆరోపణలు..

## -సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయం
## -శరద్ పవార్ తో అరవింద్ కేజ్రీవాల్ భేటీ




**న్యూఢిల్లీ, తరంగాలు**
ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య ఓటమి నేపథ్యంలో ఈవీఎం మెషిన్లపై ఇండియా కూటమి నేతల ఆరోపణలు మరింత తీవ్రమయ్యాయి. అవకతవకలు, అనుమానాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని కూటమి నిర్ణయించింది. మహారాష్ట్ర రాజకీయ దిగ్గజం శరద్ పవార్, ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మధ్య మంగళవారం జరిగిన భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. మహారాష్ట్రలోని హడప్సర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఎన్సీపీ-శరద్ పవార్ నేత ప్రశాంత్ జగ్తాప్ ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో మహా వికాస్ అఘాడికి అనూహ్య పరాభవం ఎదురైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈసారి ముందస్తు ప్రణాళిక అవసరమని భావిస్తున్నట్టు కూటమి వర్గాలు చెబుతున్నాయి. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీ గెలిచింది. అయితే, ఈసారి ఏకపక్ష విజయం సాధ్యం కాకపోవచ్చనే విశ్లేషణలు ఉన్నాయి. ఆప్ నేతలపై అవినీతి ఆరోపణలు ఉండడంతో ఈసారి విపక్ష బీజేపీ మెరుగైన ఫలితాలు సాధించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఈవీఎం యంత్రాలను సుప్రీంకోర్టు గట్టిగా సమర్థిస్తోంది. సమర్థవంతంగానే పనిచేస్తున్నాయని చెబుతోంది. తమరు ఓడిపోతేనే సందేహాలా?, గెలిచినప్పుడు ట్యాంపరింగ్ జరగలేదా? అని విపక్ష పార్టీలను ఇటీవలి విచారణ సందర్భంగా సుప్రీంకోర్ట్ న్యాయమూర్తులు మందలించారు. మరి ఇండియా కూటమి పిటిషన్లు దాఖలైతే సుప్రీంకోర్ట్ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

# సిరియా అంతర్యుద్ధంలో చిక్కుకున్న భారతీయులు

## -క్షేమంగా తీసుకొచ్చిన దౌత్యవేత్తలు



**న్యూఢిల్లీ, తరంగాలు**
సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఇప్పుడు భారతీయులు కనిపిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడ ఏ సంక్షోభం తలెత్తినా.. అక్కడ చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా స్వదేశానికి చేర్చేందుకు భారత ప్రభుత్వం 'ఆపరేషన్లు' చేపడుతోంది. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రారంభమైనప్పుడు ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ వైద్య విద్యార్థులు, ఇతరులను సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చేందుకు 'ఆపరేషన్ గంగా' చేపట్టిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు తాజాగా సిరియాలో నెలకొన్న అంతర్యుద్ధంలో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకొచ్చేందుకు భారత ప్రభుత్వం నడుం బిగించింది. సుమారు 75 మందిని సిరియాలోని కల్లోల ప్రాంతం నుంచి సురక్షితంగా బయటకు తీసుకొచ్చింది. వారిలో 44 మంది జైరీన్ (ఇస్లామిక్ ఆధ్యాత్మిక యాత్రికులు) ఉన్నారని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. జమ్ము-కాశ్మీర్‌కు చెందిన ఈ 44 మంది సిరియాలోని ఇస్లాంలో షియా వర్గానికి చెందిన పవిత్ర స్థలాల్లో ఒకటైన 'సైదా జైనాబ్' వద్ద వీరంతా చిక్కుకున్నారు. సరిగ్గా అదే సమయంలో సిరియా రాజధానిని తిరుగుబాటు దళాలు హస్తగతం చేసుకోవడం, 24 ఏళ్ల పాటు అధ్యక్షుడిగా పనిచేసిన నియంత మహమ్మద్ అల్ బషీర్ దేశం విడిచి రష్యాకు పారిపోవడం జరిగాయి. పూర్తి అల్లకల్లోలంగా ఉన్న ఆ దేశం నుంచి తమను స్వదేశానికి పంపాలని అభ్యర్థించారు. వారితో పాటు వేర్వేరు కారణాలతో సిరియాలో ఉంటున్న భారతీయులు కూడా స్వదేశానికి తిరిగొచ్చే ప్రయత్నాల్లో భాగంగా అక్కడున్న భారత దౌత్య కార్యాలయాన్ని సంప్రదించారు. దీంతో వారిని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి పొరుగుదేశం లెబనాన్ రాజధాని బీరుట్‌కు తరలించారు. బీరుట్ నుంచి భారత్‌లోని వివిధ నగరాలకు కమర్షియల్ ఎయిర్‌లైన్స్ సేవలు కొనసాగుతున్నాయి. వాటిలో తమ తమ స్వస్థలాలకు చేరుకునేలా దౌత్యాధికారులు సహకరించారు. అసలే దశాబ్దాలుగా సిరియా అంతర్గతంగా తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రపంచంలోనే అత్యంత కిరాతక ఉగ్రవాద సంస్థగా పేరుమోసిన "ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాఖ్ అండ్ సిరియా పురుడు పోసుకున్నది కూడా ఈ దేశంలోనే. ఓవైపు నియంత అల్ బషీర్ పాలన, మరోవైపు "హయత్ తహ్రీర్ అల్-షాం" తిరుగుబాటుదారులు, ఇంకోవైపు ఉగ్రవాదులు.. ఇలా అన్ని రకాలుగా తీవ్రమైన హింస, నిర్బంధాన్ని ఎదుర్కొంటున్న ఆ దేశం నుంచి మిలియన్ల సంఖ్యలో శరణార్థులుగా యూరప్ సహా ప్రపంచంలోని వివిధ దేశాలకు వలసపోయారు. ప్రస్తుతం నియంత పాలన పోయి గతంలో తిరుగుబాటుదారుల పాలన రావడం "పెనం మీద నుంచి పొయ్యి"లో పడ్డట్టుగా మారిందని అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం

(మొదటి తరువాయి)

సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ కు ప్రిపేర్ అవుతున్న పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేసింది. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో 135 మందికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. ఈ ఏడాది ఆగస్ట్ 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సివిల్స్ అభ్యర్థులకు చెక్కులు పంపిణీ చేశారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 20 మంది యూపీఎస్సీ సివిల్స్ మెయిన్స్? ఫలితాల్లో విజేతలుగా నిలిచారు. వరంగల్ అర్బన్ జిల్లాకు చెందిన ఈ. సాయి శివాని, రాహుల్ శంకేషి, పోతరాజు హరి ప్రసాద్, విక్రమ్ బేతి, ఖమ్మం జిల్లాకు చెందిన నల్లమల సాయికుమార్ , బానోతు నాగ రాజా నాయక్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కడారి శ్రీవాణి, గాదె శ్వేత, రాపర్తి ప్రీతి, మెదక్ జిల్లాకు చెందిన కుమ్మరి శ్రవణ్ కుమార్, రంగారెడ్డి జిల్లాకు చెందిన మొహమ్మద్ అశ్ఫాక్, తొగరు సూర్యతేజ, మహబూబాబాద్ జిల్లాకు చెందిన బెస్త ప్రియాంజలి, సిద్ధిపేటకు చెందిన నరిగె స్వామి, నాగర్‌కర్నూలుకు చెందిన గోకమల్ల ఆంజనేయులు, ఆదిలాబాద్‌కు చెందిన ఆర్. ప్రమోద్ కుమార్, వికారాబాద్‌కు చెందిన బి. ప్రహ్లాద్, జగిత్యాలకు చెందిన బురుగుపెల్లి నీరజ్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన జస్వంత్ కుమార్, అసిఫాబాద్-కుమ్రంభీం జిల్లాకు చెందిన రామ్టెంకి సుధాకర్ సివిల్స్ మెయిన్స్? క్వాలిఫై అయిన జాబితాలో ఉన్నారు. తెలంగాణ నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించి ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులందరికీ సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ప్రభుత్వం లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో 20 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు ఎంపిక కావడం పట్ల సీఎం అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి ఎక్కువ మంది సివిల్స్ సాధించేలా తదుపరి దశల్లోనూ అభ్యర్థులు రాణించాలని సీఎం ఆకాంక్షించారు. మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి మరో రూ.లక్ష అందిస్తామని సీఎం గతంలో హామీ ఇచ్చారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ ఎగ్జామ్ 2024 ఫలితాలను మంగళవారం విడుదల చేసింది. అభ్యర్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్‌సైట్ లో చూసుకోవచ్చు. మెయిన్ సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఇప్పుడు ఇంటర్వ్యూ రౌండ్ కు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ షెడ్యూల్ ను త్వరలోనే వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నారు. అభ్యర్థులు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రధాన కార్యాలయం, ధోల్పూర్ హౌస్, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ-110069లో ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుంది.

# కాంగ్రెస్ సర్కార్ వల్ల అన్నదాతల అరిగోస

(మొదటి తరువాయి)

సీఎం ఢిల్లీకి పంపించే మూటలపై మీకున్న శ్రద్ధ.. ప్రజలకు మీరిచ్చిన మాటలపై శ్రద్ధ లేదా అని ప్రశ్నించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ పేజి తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చి చెప్పారని కేటీఆర్ అన్నారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకు ఛిద్రమవుతుంటే ప్రేక్షక పాత్రే వహిస్తారా అని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు అన్నట్లుగా సాగుతున్న మీ పాలన తీరు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇంటింటా నిర్బంధం, సకల రంగాల్లో సంక్షోభమేనని ఈ ఏడాది పాలన రుజువు చేసిందని విమర్శించారు. గత పదేళ్లలో తాము తెలంగాణ పునర్నిర్మాణంపైనే దృష్టి పెట్టాం తప్ప.. పనికిమాలిన ఆలోచనలు చేయలేదని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని, రాజీవ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు పేర్లు మార్చలేదు, ఇందిరాగాంధీ విగ్రహాల జోలికి వెళ్లలేదు. కానీ మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ అస్తిత్వ ఆనవాళ్లను చెరిపేసే దారుణ కుట్రకు తెరలేపాడని మండిపడ్డారు. సీఎం రేవంత్ చేసిన ఈ నీచమైన, కుటిల చర్యలకు ప్రతిస్పందనగా భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ గుర్తులు తెలంగాణలో చెరగడం ఖాయం అని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు..సరిగ్గా ఏడాది క్రితం కొలువుదీరిన మీ కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ఆగం చేయడమే కాకుండా తెలంగాణ అస్థిత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది. చేతకాని, మతిలేని ముఖ్యమంత్రిని తెలంగాణ నెత్తిన రుద్ది మీరు చేతులు దులుపుకోవడంతో అన్నదాతల నుంచి ఆడబిడ్డల దాకా ప్రతివర్గం అరిగోస పడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక వర్గం దాకా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఎన్నికల టైంలో మీరు ఊరురా తిరిగి ఊదరగొట్టిన గ్యారెంటీలన్నీ గారడీలేనని మీ ఏడాది పాలన చూస్తే అర్థమైపోయింది. మీరు చేసిన డిక్లరేషన్ల పట్ల మీకే డెడికేషన్ లేదని అక్షరాలా రుజువైపోయింది. మేనిఫెస్టోలో మీరిచ్చిన 420 హామీలు.. కాంగ్రెస్ చీటింగ్ చాప్టర్ లో భాగమేనని తెలంగాణ సమాజానికి తెలిసిపోయింది. గాలి మోటర్లో వచ్చి గాలిమాటలు చెప్పి ఏడాదిపాటు పత్తా లేకుండా పోయిన మీకు, మీ పార్టీకి తెలంగాణ పట్ల రవ్వంత కూడా బాధ్యత లేదని తేలిపోయింది. ప్రగతి పథంలో పరుగులు పెట్టిన రాష్ట్రం అధోగతి పాలవుతుంటే తెలంగాణ వైపు కనీసం కన్నెత్తి చూడని మీ తీరును చూసి నాలుగు కోట్ల ప్రజలు నిత్యం రగిలిపోతున్నారు. సీఎం ఢిల్లీకి పంపే మూటలపై మీకున్న శ్రద్ధ, మీరు ప్రజలకు మీరిచ్చిన మాటపై లేకపోవడం నయవంచన, ద్రోహం కాక మరేంటి. ఏడాది పాలనలో ఏ పేజీ తిప్పి చూసినా.. మోసం మీ నైజం.. అవినీతి మీ ఎజెండా, నియంతృత్వం మీ విధానమని అడుగడుగునా తేల్చిచెప్పారు. మనసులో విషం తప్ప మెదడులో విషయం లేని సీఎం చేతిలో తెలంగాణ బతుకుచిత్రం ఛిద్రమవుతుంటే మీరు ప్రేక్షకపాత్రకే పరిమితమైన వ్యవహారంపై ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ ప్రజాగ్రహం వెల్లువెత్తుతోంది. దేశానికే వెన్నుముక అయిన రైతన్నకు వెన్నుపోటు పొడిచిన దుర్మార్గపు పాలన మీది. కాంగ్రెస్ కు అధికారమిస్తే ఏక కాలంలో రైతులందరికీ డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నీటిమూటే అయ్యింది. రుణమాఫీకి రూ. 49,500 కోట్లు అవసరమైతే తూతూమంత్రంగా చేసి చేతులు దులుపుకున్నారు. అది కూడా నాలుగు విడతలుగా ఊరించి ఊరించి ఉసూరుమనిపించడంతో.. ఇప్పటికే దాదాపు 620 మంది రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రిలో చలనం లేదు.. కాంగ్రెస్ సర్కారులో కనీస మానవత్వం లేదు. బీఆర్ఎస్ హయాంలో అప్రతిహతంగా కొనసాగిన పెట్టుబడి సాయానికి కాంగ్రెస్ రాగానే బ్రేకులు వేశారు. బీఆర్ఎస్ సిద్ధం చేసిన రైతుబంధు నిధులను ఒకసారి విడుదల చేశారే తప్ప.. ఏడాదైనా మీరు చెప్పిన రైతుభరోసాను అసలు మొదలే పెట్టలేదు.రైతాంగాన్ని నిలువునా ముంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే, కౌలు రైతులకు కూడా రైతుభరోసా కింద 15 వేలు, రైతు కూలీలకు 12 వేల చొప్పున ఇస్తామన్న హామీకి ఏడాదైనా అతీ గతీ లేదు. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని నమ్మబలికి, తీరా గద్దెనెక్కాక సన్న వడ్లకు మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కిన మీ సన్నాసి ప్రభుత్వ నిజస్వరూపాన్ని రైతులు అర్థం చేసుకున్నారు. కాంగ్రెస్ ను నమ్మితే రైతుకు గోస తప్ప భరోసా లేదని తొలి ఏడాది పాలనలోనే తేల్చి చెప్పారు. బోనస్ మాట దేవుడెరుగు కనీసం పంట కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక "సాగు" మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. విత్తనాలు, ఎరువుల కోసం మళ్లీ క్యూలైన్లో చెప్పులు, పాసు పుస్తకాలు పెట్టే దుస్థితి తెచ్చిన కాంగ్రెస్ సర్కారును చూసి అన్నదాతలు అసహ్యించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే జాబ్ క్యాలెండర్ వేసి.. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మీరిచ్చిన హామీ గంగలో కలిసిపోయింది. ఈ ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భర్తీ చేసిన ఉద్యోగాలు కేవలం 12,527 మాత్రమే. అంటే తెలంగాణ యువతకు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అక్షరాలా 1,87,473 ఉద్యోగాలు బాకీ ఉందనే విషయాన్ని తెలంగాణ యువత మరిచిపోలేదు.

## తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి తరువాయి)

హరీశ్‌రావు తెలిపారు. కానీ ఎవరో దయతో వచ్చిందని సీఎం చెబుతుంటే ఇది తెలంగాణ ఉద్యమం, అమరులను అవమాన పరచడమే అని మండిపడ్డారు. తెలంగాణకి నంబర్ వన్ విలనే కాంగ్రెస్ పార్టీ. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టకపోతే తెలంగాణ అనే మాటే లేదు కదా. తెలంగాణ అనే పదం అసెంబ్లీలో ఆనాడు నిషేధించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 16 ఏళ్ల టీడీపీ పాలనలో తెలంగాణ అనే పదం లేకుండా చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉండి ఢిల్లీలో 32 రాజకీయ పార్టీలను ఒప్పించి తెలంగాణకు అనుకూలంగా లేఖలు తెప్పించారు. 2004 నుంచి 2009 వరకు మాతో పొత్తు పెట్టుకుని తెలంగాణ ఇవ్వకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్. నవంబర్ 29 లేకపోతే డిసెంబర్ 9 ప్రకటన లేదు. డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటన లేకపోతే జూన్ 2 లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించి.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు ఉద్యమాభివందనాలు తెలిపారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. కోటి రూపాయల కన్నా, కోట్లాది ప్రజల గుండెల్లో కొలువైన తెలంగాణ తల్లే మిన్న, బతుకమ్మను తీసేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడమే అని, ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరిస్తూ.. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటిన నందిని సిధారెడ్డికి హృదయపూర్వక ఉద్యమాభినందనలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. 'కోటి రూపాయలు ముఖ్యం కాదు. కోట్లాది ప్రజల గుండెల తల్లి ముఖ్యం. అందుకే ప్రభుత్వ పురస్కారాన్ని తిరస్కరించిన' అని ప్రముఖకవి, రచయిత నందిని సిధారెడ్డి స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చటం అంటే తెలంగాణ ప్రతీకలను మార్చటమేనని, శిల్పుల గిరాకీ కోసం చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవశాత్తు అదే శిల్పులు 'నాడు కేసీఆర్ ప్రభుత్వంతో ఖర్చుపెట్టించారు..ఈనాడు ఈ ప్రభుత్వంతో ఖర్చుపెట్టిస్తున్నారు' అని వాపోయారు.

# కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారు



(మొదటి తరువాయి)

కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు ప్రభుత్వం శిక్షణా తరగతులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో శ్రీధర్ బాబు ఓ టీవీ ఛానల్‌తో మాట్లాడుతూ... ప్రతిపక్షం ప్రతి దానిని రాజకీయం చేయాలని చూస్తోందన్నారు. కేటీఆర్ ఆశల పల్లకిలో ఉన్నారని, అందుకే నాలుగేళ్లలో అధికారం వస్తుందని పగటి కలలు కంటున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ విగ్రహాలను ఎవరూ తొలగించలేరన్నారు. ఎమ్మెల్యేల శిక్షణా తరగతులకు రావొద్దని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణ తల్లి విషయంలో కావాలని రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# గ్రూప్ 2 పరీక్షలకు టీజీపీఎస్సీ సర్వం సిద్ధం

(మొదటి తరువాయి)

కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు టీజీపీఎస్సీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అభ్యర్థుల ఇబ్బందులను నివృత్తి చేసేందుకు జిల్లాల వారీగా హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ఫోన్ నెంబర్లతో కూడిన జాబితాను వెబ్ సైట్ లో విడుదల చేసింది. ఈనెల 15, 16 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 1368 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇక హాల్?టికెట్లు డౌన్?లోడ్? సమయంలో ఏవైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే 040-23542185 లేదా 040-23542187 నంబర్లకు సంప్రదించవచ్చు. ఈ-మెయిల్ సందేహాలు పంపవచ్చని టీజీపీఎస్సీ పేర్కొంది. గ్రూప్-2 ఎగ్జామ్ లో భాగంగా%ఌ%. మొత్తం 4 పేపర్లు ఉంటాయి. టీజీపీఎస్సీ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం... పేపర్-1 డిసెంబరు 15వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2 ఉంటుంది.ఇక డిసెంబరు 16వ తేదీన పేపర్?3, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-2 ప్రతి పేపరులో 150 ప్రశ్నలు 150 మార్కులకు నిర్వహించనున్నారు.

# 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్

(మొదటి తరువాయి)

కాలుమోపుతారన్నారు. ఫిబ్రవరి 27న తిరువనంతపురంలో గగన్‌యాన్ మిషన్‌ను సంబంధించిన వ్యోమగాముల పేర్లను ప్రకటించిన అనంతరం.. ప్రధాని నరేంద్ర మోదీ 2035 నాటికి భారత్‌కు సొంత స్పేస్ స్టేషన్ ఉంటుందని చెప్పారు. ఇప్పుడు ఈ కల త్వరలోనే నెరవేరబోతున్నది. ప్రస్తుతం దేశాలకు స్పేస్‌స్టేషన్స్ ఉన్నాయి. భారత్ సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తే.. చారిత్రాత్మక విజయంతో పాటు సొంత స్పేస్‌స్టేషన్ ఉన్న మూడోదేశంగా నిలువనున్నది. భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ భారత్ స్పేస్ స్టేషన్ కోసం ప్రణాళికలు రూపొందించింది. 52 టన్నుల బీఏఎస్ తొలుత ముగ్గురు వ్యోమగాములు వెళ్లొచ్చు. భవిష్యత్‌లో దాని సామర్థ్యాన్ని ఆరుకి పెంచే యోచనలో ఉన్నది. బెంగళూరులోని యూఆర్‌రావు శాటిలైట్ సెంటర్‌లో జరిగిన కన్నడ సాంకేతిక సదస్సులో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడయ్యాయి. బీఏఎస్ అనేది లైఫ్ సైన్సెస్, మెడిసిన్ రంగాల్లో శాస్త్రీయ పరిశోధనలకు మద్దతు ఇచ్చేందుకు, అంతరిక్ష పరిశోధనలను మెరుగుపరిచేందుకు భారత్ అభివృద్ధి చేస్తున్న మాడ్యులర్ స్పేస్ స్టేషన్. తొలి మాడ్యుల్ 2028లో ఎల్‌వీఎం3 వాహకనౌక ద్వారా ప్రారంభించనున్నట్లు భావిస్తున్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత స్పేస్‌స్టేషన్ రూపుదిద్దుకుంటుంది. స్పేస్‌స్టేషన్ మాడ్యుల్స్‌ని పలు దశల్లో నింగిలోకి పంపి.. ఆ తర్వాత అంతరిక్షంలోనే వాటిని అనుసంధానిస్తారు. 2035 నాటికి స్పేస్‌స్టేషన్ పూర్తవుతుంది.

# వరకట్న వేధింపుల కేసుల్లో జాగ్రత్తలు పాటించాలి

(మొదటి తరువాయి)

కుటుంబ సభ్యులు అనవసర ఇబ్బందులు పడకుండా జాగ్రత్తపడాలని చెప్పింది. ఫ్యామిలీ వివాదాల కారణంగా తలెత్తే క్రిమన్ కేసుల్లో నిర్దిష్ట ఆరోపణలు లేకుండా కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడాన్ని ప్రారంభంలోనే అడ్డుకోవాలని జస్టిస్ బీవీ నాగరత్న, ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. భార్యాభర్తల మధ్య విభేదాల కారణంగా గృహ సంబంధిత వివాదాలు తలెత్తిన సమయంలో భర్త కుటుంబ సభ్యులందరినీ ఇరికించే ప్రయత్నం తరచుగా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమేనని.. న్యాయపరంగా ఇది రుజువైందని ధర్మాసనం పేర్కొంది. ఇలాంటి పరిస్థితిలో చట్టాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా అమాయకులు ఎవరూ చిక్కుకోండా కోర్టులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పింది. భర్తతో పాటు ఆయన అతడి తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై భార్య దాఖలు చేసిన ఓ వరకట్న వేధింపుల కేసును కొట్టివేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. అయితే, ఆ ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టివేసింది.

# మోహన్ బాబు మీడియాపై దాడి..

(మొదటి తరువాయి)

తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఈరోజు ఉదయం 10.30గంటలకు విచారణకు హజరు కావాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే మంచు ఫ్యామిలీలోని గొడవను కవరేజ్ చేయడానికి వెళ్లిన మీడియాపై మోహన్ బాబు దాడి చేయడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనలో టీవీ9 ప్రతినిధి రంజిత్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కంటికి, చెవికి మధ్య మూడు చోట్ల జైగోమాటిక్ ఎముక విరిగినట్లు వైద్యులు తెలిపారు. టీవీ9 మీడియా ప్రతినిధి రంజిత్ పై దాడి చేసిన అనంతరం అక్కడి నుంచి మోహన్ బాబు, విష్ణు వెళ్లిపోయారు. ప్రస్తుతం మంచు మనోజ్ జల్ పల్లిలోని మోహన్ బాబు ఇంటిలోనే ఉన్నారు. మోహన్ బాబు ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తతల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే మోహన్ బాబు, మంచు విష్ణు, మంచు మనోజ్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు.మీడియాపై మోహన్ బాబు దాడి చేసిన ఘటనపై పోలీస్ శాఖ సీరియస్ అయ్యింది. ఈ క్రమంలోనే మోహన్‌బాబు బౌన్సర్లను బైండోవర్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే మోహన్‌బాబు, విష్ణు గన్‌లను స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫిల్మ్ నగర్ పోలీసులు మంచు మోహన్ బాబు, విష్ణు నుంచి తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే బుధవారం ఉదయం 10:30 గంటలకు విచారణకు హాజరుకావాలని రాచకొండ పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే మోహన్ బాబు నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. జర్నలిస్టుపై దాడికి దిగడంతో మోహన్ బాబుకు వ్యతిరేకంగా పలువురు జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. మీడియాపై దాడికి నిరసనగా ఆయన ఇంటి వద్ద బైఠాయించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు మోహన్ బాబు ఆసుపత్రిలో చేరారు. గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆసుపత్రిలో ప్రస్తుతం ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. ఆయన వెంట పెద్ద కుమారుడు విష్ణు ఉన్నారు. టీవీ9 జర్నలిస్ట్ రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తూ హైదరాబాద్ ఫిల్మ్ చాంబర్ దగ్గర జర్నలిస్ట్ సంఘాలు ఆందోళనకు దిగాయి.

తరంగాలు

# కొత్త పంచాయతీలకు ప్రజల ఆమోదం..





**-సంబరాలు చేసుకున్న కొత్త గ్రామపంచాయతీల ప్రజలు..**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ గ్రామసభల్లో తీర్మానం**
**-మూడు పంచాయతీల ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మాణం చేసిన ఆయా గ్రామాల ప్రజలు..**



**పాలేరు, ఆర్సీ.11డిసెంబర్(తరంగాలు)**
కొత్త పంచాయతీలకు గ్రామ ప్రజలు ఆమోదం లభించింది. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసేందుకు జీవో జారీ చేయగా, ఆయా గ్రామాల్లో ప్రజలు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచుతూ టపాసులు కాలుస్తూ సంబరాల్లో నిమగ్నమయ్యారు. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయడం పట్ల పక్షం వ్యక్తం చేశారు .కొత్త పంచాయతీని ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఆయా గ్రామసభల్లో ధన్యవాదాలు తీర్మానాన్ని ఆమోదించారు. కొత్త పంచాయతీలు ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ఆ గ్రామాల ప్రజలు. చిన్న గ్రామాల్లో పరిపాలన సౌలభ్యం మేరకు కొత్త పంచాయతీలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పల్లెలు పట్టుకొమ్మలాంటివని .ఆ పల్లెలు అభివృద్ధి జరిగితే దేశాభివృద్ధి జరుగుతుందని, ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం చిన్న గ్రామాలను సైతం నూతన పంచాయతీలుగా ఏర్పాటు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు .మూడు పంచాయతీలలో ఏకగ్రీవ తీర్మానం. పాలేరు నియోజకవర్గం లోనికూసుమంచి మండలంలో మూడు గ్రామాలను కొత్త పంచాయతీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు జీళ్ళచెరువు పంచాయతీ పరిధిలో ఉన్న గోపాలరావుపేట, గైగొళ్ళపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఉడతలగూడెం, ఎర్రగడ్డతండా పంచాయతీ పరిధిలో ఉన్న దుబ్బతండా గ్రామాలను కొత్తగా పంచాయతీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ జీవో విడుదల చేసింది. అందుకు గాను ఆయా పంచాయతీలలో గ్రామ సభలను ఏర్పాటు చేయాలని ఆదేశించగా, బుధవారం ఆ మూడు పంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభను ఏర్పాటు చేయగా, ప్రజలందరు పెద్దసంఖ్యలో హాజరై కొత్త గ్రామ పంచాయతీలకు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. పంచాయతీలను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూనే ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సభల్లో కొత్త పంచాయతీలు ఆమోదిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు.మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు.కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామసభల్లో ధన్యవాద తీర్మానాన్ని ఆమోదించారు. జీళ్ళచెరువు గ్రామసభలో సంబరాలు.కూసుమంచి మండలంలోని గోపాలరావు పేట గ్రామాన్ని ప్రజల విజ్ఞప్తి మేరకు నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయించడం పట్ల జీళ్ళచెరువు పంచాయతీ కార్యాలయంలో సంబరాలు చేశారు. స్వీట్లు పంచుకున్నారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గోపాలరావుపేట గ్రామస్తులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సొసైటి డైరెక్టర్ ఇంటూరి ఉపేందర్, గ్రామస్థులు బత్తుల కన్నయ్య, గాదే ఉపేందర్, బెజవాడ శ్రీకాంత్, గాదె వెంకటేశ్వర్లు, సుధీర్, సునిల్, రాంగోపాల్, రమేష్, ఇంటూరి వెంకటేశ్వర్లు, రాము,గైగొళ్ళపల్లి మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, మట్టె గురువయ్య, కొరట్ల గణేష్, దారెల్లి గురుమూర్తి, సంఘబత్తుల దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 10 బారికేడ్లు,30 కుర్చీలు పంపిణి

**-క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుబేదారి పోలీసులకు అందజేత**
**-బారికేడ్లు,కుర్చీలు అందజేసిన సంస్థకు,వారి బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించిన**
**-సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి**




**వరంగల్ ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు ):**
సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ట్రాఫిక్ సమస్యను గుర్తించి సిఎస్ఆర్ నిధులతో క్రెడిట్ ఆక్సిస్ గ్రామీణ లిమిటెడ్ ఆండ్ క్రెడిట్ ఆక్సిస్ ఇండియా ఫౌండేషన్ వారు బుధవారం 10 బారికేడ్లు అందజేయడంతో పాటు, పోలీస్ స్టేషన్ అవసరాల నిమిత్తం 30 కుర్చీలను సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి కి, సంస్థ ప్రతినిధులు రీజినల్ మేనేజర్ చంద్రశేఖర్ ఏరియా మేనేజర్ నరేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుబేదార్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చి బారికేడ్లు మరియు కుర్చీలను అందజేసిన సంస్థకు, వారి బృందానికి ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య దృష్ట్యా సుబేదారి పోలీస్ స్టేషన్ కు 10 బారికేడ్లు మరియు స్టేషన్ అవసరాల నిమిత్తం 30 కుర్చీలను అందజేయడం జరిగిందన్నారు.భవిషత్తులో ఇలాంటి మరిన్ని సామాజిక కార్యక్రమలు కొనసాగుతాయని తెలిపారు.

## బఫర్ జోన్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

**-ఎండీ నయీం చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు**





**చెన్నూర్, డిసెంబర్ 11. (తరంగాలు)**
ఊరు మందమర్రి చెరువు ప్రాంతానికి సంబంధించిన బఫర్ జోన్ లో తవక్కల్ పాఠశాల బహుళ అంతస్థుల నిర్మాణాలు, అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా కట్టారని, ఇదే కాక ఇతర నిర్మాణాలు బఫర్ జోన్ లోపల అక్రమంగా జరిగాయని, దీనికి సంబంధించిన శాఖలు అయినటువంటి మందమరి మున్సిపల్ కమిషనర్ కి , మందమర్రి తహసీల్దారుకి, అదేవిధంగా ఇరిగేషన్ ఏఈకి ఈరోజు చెన్నూరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి నయీం మాట్లాడుతూ.. వర్షాకాలం లో మొదలైన సర్వే ఇప్పటి వరకు కూడా జరగకుండా అధికారులు ఆలస్యం చేస్తూ వస్తున్నారు, అడిగితే సర్వే జరుగుతుంది. అనే సమాధానం చెబుతున్నారు, కొన్ని నెలలు కావస్తున్న సర్వే మొదలై ఇంకా కూడా పూర్తి కాకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటో అధికారులకే తెలియాలని, దీనీ వెనుక ఎటువంటి దురుద్దేశం ఉన్న స్థానిక అధికారుల మీద, ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఊరు మందమర్రికి సంబంధించిన సర్వే త్వరగా జరపాలని అలాగే బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని, దీనికి పర్మిషన్ ఇచ్చిన అధికారులపై కూడా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని, యువజన కాంగ్రెస్ చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఎండి నయీం ఆరోపించడం జరిగింది.

## ఆశ వర్కర్లు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు

**-టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



ఆశ వర్కర్లు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో ఆశా వర్కర్ల వేతనాల పెంపుపై ఎన్నిసార్లు నిరసనలు, ధర్నాలు చేసిన పట్టించుకోని వాళ్లు ఇప్పుడు మసలి కన్నీళ్లు కారుస్తున్నారని ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం అని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని చాటేలా విజయోత్సవాలు జరుగుతుంటే తట్టుకోలేని ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆశా వర్కర్లను రెచ్చగొట్టారని విమర్శించారు.సీఎం రేవంత్ రెడ్డి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ఆశ వర్కర్ల స్వేచ్ఛను గౌరవిస్తుందని ఆశా వర్కర్లు సమయమనంతో వ్యవహరించాలని వెంకట రమేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**





**వరంగల్ ప్రతినిధి,11డిసెంబర్ (తరంగాలు):**
వరంగల్ పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కాసర్ల రాజు కుమారుడు సిద్ధార్థ – యామిని వివాహం బుధవారం వరంగల్ నర్సంపేట రోడ్ కోట గండి, పీడీర్ గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహ మహోత్సవానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అదితిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు బాల్నే శరత్ బాబు,బేతి అశోక్ బాబు,సిలువేరు కుమార స్వామి,కరిమిళ్ళ సంపత్ రావు, భూషబోయిన సంపత్ యాదవ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలరావుపేట భూషేకరణ తీరు మారాలి.

**గోపాలరావుపేట తాత ముత్తాతల కాడ నుంచి సాగులో ఉన్న భూములు గత 90 సంవత్సరాల నుంచి భూమిని నమ్ముకుని 150 కుటుంబాలు జీవన ఉపాధిలా సాగిపోతున్న సమయంలో తాసిల్దార్ హెచ్చరిక బోర్డుతో రోడ్డున పడ్డ 150 కుటుంబాలు**



**పినపాక ఆర్ సి /తరంగాలు**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం గోపాలరావుపేట భూములు కోల్పోతున్న రైతులు పాతకాలపు జాగీర్దార్ ఆగడాలను తలపించే విధంగా ప్రభుత్వలు వ్యవహారిస్తున్నాయి, . తక్షణమే ఆ భుషేకరణ లో బహిరంగ ప్రజా విచారణలో ప్రజలకు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేవిదంగా అవకాశం కల్పించాలి.ధీనికి ప్రజాప్రతినిధులు మరియు అధికార యంత్రాంగం సహకరించాలి.ఎన్నో ఉద్యమాలు, పోరాటాల తర్వాత రైతులకు మేలు చేసేలా 2013 భూసేకరణ చట్టం అమల్లోకి వచ్చింది. వాటిని అమలు చేస్తే ఎక్కడ పరిహారం ఎక్కువ ఇయ్యాల్సి వస్తుందోనని, ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అంతటి చట్టాన్ని నీరు కారుస్తున్నాయి అలా చేయటం రాజ్యాంగ, ప్రజాస్వామ్య తీరుకు విరుద్ధం.స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని గ్రామంలో భూ నిర్వాహకులకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటున్నాం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారం లో ముగిసిన పినపాక మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు




**పినపాక ఆర్ సి /తరంగాలు**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బయ్యారంలో ప్రారంభమైన ఘనంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు పల్లె నుండి ప్రపంచ స్థాయి విజేతలను వెలికి తీయడం కోసం గ్రామీణ స్థాయి నుంచి తెలంగాణ ప్రభుత్వం పోటీలను నిర్వహించడం జరుగుతుంది ఈ పోటీల్లో ఇనపాక మండలంలోని 23 పంచాయితీల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది మండల స్పెషల్ ఆఫీసర్ తాతారావు ప్రారంభించారు ఇలాంటి పోటీలలో క్రీడాకారులు పాల్గొని బాగా ఆడి జాతీయ స్థాయిలకు చేరుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ రామకృష్ణ మండల విద్యాధికారి నాగయ్య సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఎంపీఓ వెంకట్ రెడ్డి పి డి వీరన్న, రాములమ్మ, విజయ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలో విజేత ల వివరాలు కబడ్డీ విజేతగా బయ్యారం గ్రామపంచాయతీ జట్టు, రెండవ స్థానంలో సింగిరెడ్డిపల్లి జట్టు నిలవడం జరిగింది. వాలీబాల్ విభాగంలో అమరారం పంచాయతీ జట్టు విజేతగా నిలవడం జరిగింది. పొట్లపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలవడం జరిగింది. ఖో –ఖో విభాగంలో బయ్యారం పంచాయతీ జట్టు విజయం సాదించడం జరిగింది

# విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి.





**-క్రీడల్లో గెలుపోటములు సహజం**

**-మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు):** క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, గెలుపొందిన క్రీడాకారులు ఉప్పొంగిపోకుండా క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, ఓటమి చెందిన క్రీడాకారులు కృంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా



కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలసి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి క్రీడాకారులతో కలసి కబ్బడి ఆడి అందరిని ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులు తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలుగులోకి తేవాలని, ప్రతి సంక్రాంతికి ముందు ఇలాంటి క్రీడలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ప్రతి విద్యార్థికి క్రీడలు ఎదగడానికి బోధపడతాయని, క్రీడల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు ఆరోగ్య కరంగా ఉంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజు నడక, పరుగు వ్యాయామం చేయాలని, ఎండకు ఎండి వానకు తడిసిన వారే ఆరోగ్యకరంగా ఉంటారని తెలిపారు. ఇలాంటి క్రీడల్లో పాల్గొనకుండా పెంపకం కోళ్ల లాగా పెరగవద్దని, తరగతి గదుల్లో విద్యను అభ్యసించిన తరహాలోనే క్రీడలలో పాల్గొనాలని సూచించారు. మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్థాయికి జిల్లా స్థాయి లో రాణించిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ తో పాటు జిల్లా క్రీడల శాఖ అధికారి తుల రవి, ఎంపి డి ఓ రామక్రిష్ణ, సంబంధిత అధికారులు విద్యార్థిని,విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐఈఆర్ పోర్టల్ మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ వినోద్.

**-జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస అవార్డు.**

**పినపాక ఆర్ సి /తరంగాలు** వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ లను సీఐఈఆర్ పోర్టల్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేయడంలో ప్రతిభ చూపిన కానిస్టేబుల్ కొమరం వినోద్ కుమార్ కు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ప్రశంస అవార్డు అందజేశారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు ఈ ప్రశంసా అవార్డ్ ను అందజేశారు.



కాగా జిల్లా వ్యాప్తంగా 220 మొబైల్ ఫోన్లు ఈ సందర్భంగా సంబంధిత వినియోగదారులకు అందించారు. కాగా ఏడూళ్ళ బయ్యారం పీఎస్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ లో ప్రతిభ కనబరిచిన ఏడూళ్ళ బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కొమరం వినోద్ కుమార్ ను అంకిత భావంతో విధులు నిర్వహించడం పట్ల ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు ఎస్ ఐ రాజ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు.

**-కూసుమంచి మండలంలోని గోపాలరావు పేట గ్రామాన్ని ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు.**



**పాలేరు ఆర్సీ.11డిసెంబర్ (తరంగాలు).** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి గోపాలరావుపేట గ్రామస్తులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు అభినందనలు మంత్రి కి తెలియజేశారు.ఈ సందర్భంగా కుసుమంచి క్యాంపు కార్యాలయంలో స్వీట్లు పంచుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జూకురు గోపాలరావు ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీ బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సెట్ రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఇంటూరి పుల్లయ్య, కాంగ్రెస్ నాయకులు బాదావత్ రవి, కందునూరి లక్ష్మీనారాయణ ,సంద్ర ఉపేందర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు..

# విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలి





**-అట్టహాసంగా జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రారంభం**

**-వాస్తవిక దృక్పథం,శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ సహిత బోధనను ఉపాధ్యాయులు అమలు చేయాలి**

**-మంత్రి దనసరి అనసూయ సీతక్క**

**ములుగు ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు):** విద్యార్థులు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలనీ, ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధన చేసే సందర్భంలో వాస్తవిక దృక్పథాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని బోధించాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.బుధవారం జాకారంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర గురుకుల పాఠశాల,కళాశాలలో ములుగు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ ప్రదర్శన రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**-ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ**

పరిసరాల నుండి శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, గతంలో శాస్త్రవేత్తలు అంతా కూడా సమాజాన్ని,





ప్రకృతిని పరిశీలించి అనేక రకాల ఆవిష్కరణలు చేయడం జరిగింది.అందులో భాగంగా విమానాన్ని తయారు చేయడం, ఓడలు తయారు చేయడం, ఇవన్నీ కూడా సహజసిద్ధంగా పక్షులు మరియు చేపల యొక్క జీవన విధానాన్ని అధ్యయనం చేసి ఆవిష్కరణ చేశారనీ అన్నారు. నేటి విద్యార్థులు కూడా మన భారతీయ శాస్త్రవేత్తల జీవితాలను, వారి ఆవిష్కరణను ఆదర్శంగా తీసుకొని నిత్యము పరిసరాలను పరిశీలిస్తూ సహజ సిద్ధ పరిస్థితులను గమనిస్తూ తద్వారా శాస్త్రీయ విజ్ఞానాన్ని నేర్చుకొని భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. ములుగు జిల్లాలో కూడా అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలుగా ఉన్నారని, అటువంటి మాణిక్యాలను వెలికి తీసే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలియజేశారు.

**-ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

సైన్సు, గణితములను ఇష్టపడి చదివినవారు తమ సృజనతో నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు త్వరగా పరిష్కారం చూపగలగుతారన్నారు.సమస్యకు పరిష్కారం చూపడం, ఆలోచన చేయడానికి సైన్స్, గణితము ఎంతగానో దోహదపడతాయన్నారు. ఇక్కడ ఏర్పాటుచేసిన జిల్లా వైజ్ఞానిక సదస్సు లో భాగస్వాములైన విద్యార్థులు భావిశాస్త్రవేత్తలుగా ఎదగేలా ప్రతిభ చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మన జిల్లా ఖ్యాతిని పెంచాలని సూచించారు.ఈ బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ మనక్ ప్రదర్శనను జిల్లా నలుమూలల నుండి 500 మంది విద్యార్థులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాసులు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ ఏ వెంకటేశ్వర్లు, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు వివిధ సంఘాల జిల్లా బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల పాత్ర కీలకం

**జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి**





**వరంగల్ ప్రతినిధి, 11డిసెంబర్(తరంగాలు):** పరీక్షా నిర్వహణలో బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ల పాత్ర కీలకం అని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. గ్రూప్ 2 టీజీపీఎస్సీ డిసెంబర్ 15,16 తేదీలలో నిర్వహించే పరీక్షకు బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ట్రైనింగ్ బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు లో నిర్వహించారు.ఈ ట్రైనింగ్ కి జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్యాం ప్రసాద్ లు పాల్గొని బయో మెట్రీక్ అటెండెన్స్ యాప్ ఎలా ఉపయోగించాలో పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చారు.ఈ బయోమెట్రిక్ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాగ్రత్తగా అభ్యర్థుల అటెండెన్స్ తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 28 పరీక్ష కేంద్రాలకు గాను 11,309 అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, అందుకు కు గాను 86 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు ట్రైనింగ్ ఇవ్వడమైనది.160 అభ్యర్థులకు ఒక్క బయోమెట్రిక్ చొప్పున 86 బయోమెట్రిక్ టాబ్స్ ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమాల్లో బయోమెట్రిక్ ఇన్విజిలెటర్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు ఉత్సవం

**వర్ధన్నపేట,11డిసెంబర్,(తరంగాలు):** అయ్యప్ప మాలదారులు ఇల్లంద గ్రామంలోని అయ్యప్ప ఆలయం నుండి పంబా ఆరట్టు ఉత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి వారి ఉత్సవ మూర్తులను అయ్యప్ప స్వాముల శరణు ఘోష ల మధ్య పెట్టే తుళ్ళి ఆడుతూ స్వామి దింతక్కతోం తోం.. అయ్యప్ప దింతక్కతోం తోం అంటూ విభూది చందనం పూసుకొని అయ్యప్ప స్వామి భజనలు చేస్తూ గురు స్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో గ్రామంలోని ఊర చెరువు వద్దకు చేరుకుని స్వామి



వారికి పంచామృత అభిషేకంలు చేసి ఆలయప్రవేశం గావించారు.అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో దాదాపు 50 మంది భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అనుగ్రహం వలన ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మన ప్రాంతం పాడి పంటలతో అభివృద్ధి చెందాలని అయ్యప్ప స్వామిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పెద్దిరెడ్డి,పెంచాల కుమారస్వామి, సలెందర్ రెడ్డి గురు స్వాములు,అయ్యప్ప దీక్ష స్వాములు,అయ్యప్ప స్వామి భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి పార్థివ దేహానికి కంది కృష్ణ చైతన్య రెడ్డి నివాళి



**చెన్నారావుపేట డిసెంబర్ 11 (తరంగాలు)**

చెన్నారావుపేట మండలం నెం1 కాలనీకి చెందిన పసునూరి యాకూబ్ ,బాబు, సామ్యూల్ తల్లి పసునూరి ఎల్లమ్మ ఆనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కంది కృష్ణ చైతన్య రెడ్డి ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పీ కొఆప్షన్ ఎం.డి రఫీ , బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు కుసుమ నరేందర్,నర్మెట సాంబయ్య ,సాధు నర్సింగరావు,ఆకులపెల్లి సుదర్శన్, జంగిలిరాజేష్ ,జంగిలిరమేష్ ,బరపాక నవీన్,జంగిలి సతీష్ ,తీగల అశోక్, పైసా సాగర్,పార్టి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**నర్సంపేట ఆర్సీ,డిసెంబర్ 11 (తరంగాలు న్యూస్):**

నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు నూనె రంజిత్‌లావణ్య కుమార్తెలు రమ్యశ్రీ, హేమశ్రీ చిన్నారుల కర్ణ వేదన (చెవులు కుట్టించుట) కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, గూడూరు సందీప్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, పట్టణ సోషల్ మీడియా ఇన్చార్జ్ సామల ప్రవీణ్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడికి ఈగ మల్లేశం నివాళులు



**వర్ధన్నపేట,11డిసెంబర్,(తరంగాలు):**

స్వాతంత్ర్య సమరయోధుడికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం నివాళులు అర్పించారు.బుధవారం వర్దన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన జమాల్ పూర్ రామ్ చందర్ జీ ప్రథమ సంవత్సరీకం సందర్భంగా ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారి కుటుంబ సభ్యులతో గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సిలువేరు కుమారస్వామి,టింగిల్ కార్ హుస్సేన్ జీ,కరిమిళ్ళ సంపత్ రావు,భాషబోయిన సంపత్ యాదవ్,శ్రీనివాస్,నాయకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని

**హైదరాబాద్,11డిసెంబర్,(తరంగాలు):**



నూతన గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమితులైన కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన డిసిసిబి డైరెక్టర్ కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

## ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తా...

**-అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**-సమాచార హక్కు చట్టం కమీషనర్లను నియమించాలని మినిస్టర్ కొండా సురేఖ కు వినతి పత్రం అందజేసిన**

**-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్...**



**హైదరాబాద్, 11డిసెంబర్ (తరంగాలు):**

ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఆర్టీఐ కమిషనర్లను నియమించేందుకు కృషి చేస్తానని అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం హైదరాబాద్ లో తెలంగాణ అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను సచివాలయంలోని ఆమె కార్యాలయంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్, జాతీయ,రాష్ట్ర కమిటీ సభ్యులు సమాచార హక్కు చట్టం - 2005 కమిషనర్లను నియమించాలని బుదవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు ఉందన్నారు.ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం వివిధ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోగా,30రోజుల్లోగా ఇవ్వ వలసిన సమాచారాన్ని కొన్ని నెలలు గడిచినా ఇవ్వడం లేదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి మాట్లాడుతూ సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్ సమాచారం ఇవ్వట్లేదనీ, అలాగే సెక్షన్ 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేస్తే స్టేట్ కమిషన్ ఆఫీస్ లో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీఐ కమిషనర్లను నియమించాలని, సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్,రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ అని చెప్పుకునే ప్రధాని మోడీ ఓబీసీలకు న్యాయం చేయకపోవడం విచారకరం



**-తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఉన్న ఖాళీల భర్తీలో ఓబీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**-కేసీఆర్ హయాంలో తమకు సముచిత గౌరవం లభించింది**

**-దేశవ్యాప్తంగా కులగణనను వెంటనే చేపట్టాలి**

**-ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**




**న్యూ ఢిల్లీ,11డిసెంబర్,(తరంగాలు):**

చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధన,రాజ్యాధికారమే ధ్యేయంగా, లక్ష్యంగా ఓబీసీలు మరింత సంఘటితమై ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు.బుధవారం ఓబీసీ ఇంటెలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ లో జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు.ఐఏఎస్ రిటైర్డ్ అధికారి చిరంజీవులు ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సదస్సుకు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు మధుసూదనాచారి,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మధుకర్,బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ శ్రవణ్,డాక్టర్ సుధాకర్ తదితరులు హాజరై ప్రసంగించారు. అంతకుముందు ఎంపీ రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే పుట్టా మధుకర్, బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్,డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు.ఈ సదస్సులో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఓబీసీ అయ్యి ఉండి కూడా అన్ని రంగాలలో మనకు అన్యాయమే జరుగుతుండడం తీవ్ర విచారకరమని భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు.మోడీ ప్రధాని పదవి చేపట్టి 11సంవత్సరాలు పూర్తైన కూడా కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం,చట్టసభల్లో రిజర్వేషన్స్ కల్పించకపోవడం బాధాకరమన్నారు. జనాభాలో 60శాతానికి పైగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.దేశవ్యాప్తంగా జనగణన త్వరలో మొదలుకానున్నందున,ఇందులో కులగణనను కూడా ఒక అంశంగా చేపట్టి అన్ని కులాల జనాభా మొత్తాన్ని తేల్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తద్వారా వచ్చే ఎన్నికల నుంచి చట్టసభలలో మహిళలతో పాటు ఓబీసీలకు రిజర్వేషన్స్ అమలవ్వడానికి వీలవుతుందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా, ఓబీసీ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించకుండా మహిళా రిజర్వేషన్స్ అమలు పర్చడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళ,ఓబీసీ రిజర్వేషన్స్ అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ రాష్ట్రం ఏర్పాటైన మొదట్లోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేసిన విషయాన్ని ఎంపీ వద్దిరాజు ఈ సందర్భంగా గుర్తు చేశారు.తెలంగాణ మంత్రిమండలిలో ఏడాదిగా ఖాళీగా ఉన్న 6 స్థానాల భర్తీ సందర్భంగా బీసీలకు ప్రాధాన్యతనివ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు హయాంలో బీసీలకు సముచిత గౌరవం లభించిందని వివరించారు. మనమందరం మరింత ఐకమత్యంతో ముందుకు సాగడం ద్వారా చట్టసభల్లో రిజర్వేషన్స్ సాధించుకుందామని ఎంపీ రవిచంద్ర ఓబీసీలకు పిలుపునిచ్చారు. ఈ విధమైన సభలు, సమావేశాలు, సదస్సులు,చర్చాగోష్ఠుల ద్వారా ఓబీసీల సంఘటిత శక్తిని దేశవ్యాప్తంగా చాటి చెబుదామన్నారు.ఈ సదస్సులో మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్,మాజీ ఎమ్మెల్యే అనిల్, ఓబీసీ నాయకులు సిద్ధేశ్వర్,డీ.వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హైదరాబాద్,11డిసెంబర్,(తరంగాలు):**



హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ ఎంసిహెచ్ఆర్డిలో నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాంలో వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.బుధవారం శాసనసభ, శాసన పరిషత్ సభ్యులకు ఏర్పాటుచేసినకార్య విధానం, కార్యక్రమం నిర్వహణ నియామవళి పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ లో అనుసరించే విధానాలు, చట్టాలపై అవగాహన,తదితర అంశాలను వివరించడం జరిగిందన్నారు. సభ గొప్పతనం ,ప్రజలకు ఎలాంటి మెసేజ్ ఇవ్వాలని అనే అంశాలపై ఈ ప్రోగ్రాం ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# సామాజిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి






**-ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్,వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్**

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు**

**చెన్నారావుపేట,డిసెంబర్ 11 (తరంగాలు):** సామాజిక హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషిచేసి,మానవ హక్కులను కాపాడాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మానవ హక్కుల 76వ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) రాష్ట్ర సమావేశాన్ని జగిత్యాల జిల్లా కేంద్రంలో నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హ్యూమన్ రైట్స్ కేంద్ర సమాచార హక్కు మాజీ కమిషనర్ నల్సార్ న్యాయ విద్యాలయం డీన్ మాడభూషి శ్రీధర్ హాజరయ్యారు.ఈ సమావేశానికి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి దాదాపు 22మంది కమిటీ సభ్యులు హాజరయినట్లు వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్,వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలు - హక్కులు సాధించే విధానాలను ప్రతిఒక్కరికి వివరించి ఆ హక్కులను ఎదురుగా ప్రశ్నించినప్పుడే మనకు మనం చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని అన్నారు. మానవ హక్కులను ఉల్లంఘించకుండా పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు.. మానవ హక్కుల కార్యకర్తలు అంటే ప్రభుత్వానికి సమాజానికి వ్యతిరేకం కాదు అనేడు భావన ఉండకూడదని సమాజంలో రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేయబడిన సమాచార హక్కు చట్టాన్ని సద్వినియం చేసుకొని న్యాయం కోసం పోరాడడమే జాతీయ మానవ హక్కుల పోరాటమని మానవ హక్కుల పరిరక్షణ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీవో) లో పని చేయడానికి కలిసి రావాలని ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ కోరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్లు భేతి విశ్వబంధు (భాస్కర్), భూక్య బద్రు, జిల్లా సెక్రటరీలు పసుల అశోక్ కుమార్, గాదగోని బిక్షపతి, బాదావత్ వీరు, జిల్లా మహిళా సెక్రటరీ బండి విజయ, జిల్లా ఈసీ మెంబర్లు మద్దెల శ్యాం కుమార్, కాసుల లక్ష్మణాచారి, దుగ్గొండి మండల సెక్రెటరీ జన్ను బాబు, చెన్నారావుపేట మండలం మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, మండల జనరల్ సెక్రెటరీ కారుపోతుల శ్రీదేవి, మండల మహిళా సెక్రటరీ పింగిలి రూప, నర్సంపేట పట్టణ కార్యదర్శి గోపగాని నాగరాజు పాల్గొన్నారు.

# బహుజన కులాల మహిళల అస్తిత్వ ఆత్మగౌరవ ప్రతిరూపమే తెలంగాణ తల్లి విగ్రహ రూపం

**వర్ధన్నపేట,11డిసెంబర్, (తరంగాలు):** బహుజన కులాల మహిళల అస్తిత్వ ఆత్మగౌరవ ప్రతిరూపమే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపం అని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు,జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడంతో పాటు కవులను,కళాకారులను అరుదైన గౌరవంతో ప్రతిష్టాత్మక పురస్కారాలను అందిస్తూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని,అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు.రాష్ట్ర ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ విగ్రహ ఏర్పాటును యావత్ తెలంగాణ మహిళ తల్లుల రూపంలో తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుజన సంఘాలు, ప్రజాసంఘాల



ఆధ్వర్యంలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇంత గొప్ప తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేసిన ప్రజా ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలు బురదజల్లే ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరమని, గత పది సంవత్సరాలుగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తుంగలో తొక్కి తెలంగాణ గీతాన్ని అవమానపరిచి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఏనాడు అధికారికంగా ప్రకటించని నాయకులు నేడు సామాన్య మహిళా తల్లుల రూపంపై విషం చిమ్మడం దుర్మార్గమని మండిపడ్డారు.కన్న తల్లికి అన్నం పెట్టనే లేదు పిన్నతల్లికి బంగారు గాజులు చేస్తానని అనే విధంగా గత పది సంవత్సరాలుగా గుర్తురాని తెలంగాణ తల్లి తెలంగాణ సంస్కృతి నేడు గుర్తుకొచ్చిందా అని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడగా సంవత్సరంలోపే తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం సాక్షిగా ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేసే ముందు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య,ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి,కాంగ్రెస్ నాయకులు రాజు,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీకి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

**-ఏయంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**కేసముద్రం, డిసెంబర్ 11, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ అవ్వడానికి సహకరించిన విలీన గ్రామాల ప్రజలకు,వివిధ పార్టీల నాయకులకు, సంఘాల నాయకులకు మరియు ప్రజలకు కృతజ్ఞతలు అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు.కేసముద్రంలో పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ అవ్వడానికి వెళ్లిన గ్రామాలైన కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, అమీనాపురం, సబ్ స్టేషన్ తండ ,దన్నసరి గ్రామాలలోని వివిధ పార్టీల నాయకులకు, సంఘాల నాయకులకు, మరియు గ్రామాలలోని ప్రజలు అనుకూలంగా సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కేసముద్రం మున్సిపాలిటీ అవ్వడానికి అన్ని రకాల అర్హతలు ఉండడం వల్ల ప్రభుత్వం కేసముద్రాన్ని మున్సిపాలిటీగా ప్రకటించిందని తెలిపారు.కేసముద్రాన్ని 30 నుండి 40 సంవత్సరాల వరకు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఒక ప్రణాళికబద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.కేసముద్రంలో కరెంటు వాడకం అధికంగా ఉండడం వల్ల మాటిమాటికి కరెంట్ ట్రిప్ అవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇకపై అలాంటి పరిస్థితి



ఉండబోదని సంజీవరెడ్డి తెలిపారు. కల్వల లో 130 కిలోవార్డ్స్ సబ్ స్టేషన్,ఉప్పరపల్లి,కేసముద్రం విలేజ్ లలో 33 కిలో వాట్స్ సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయని,అలాగే ముప్పై పడకల ఆసుపత్రినీ నెలకొల్పబోతున్నట్టు తెలిపారు.బైపాస్ రోడ్డు,సెంట్రల్ లైటింగ్ సిస్టం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు నెలల్లోనే కేసముద్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు.కేసముద్రం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,వేం నరేందర్ రెడ్డి కి,ఎంపీ బలరాం నాయక్,ఎమ్మెల్యే మురళి నాయక్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.పీసిసి సభ్యులు దస్రు నాయక్ మాట్లాడుతూ గతంలో అనేక కారణాలతో కేసముద్రం మున్సిపాలిటీ ప్రక్రియ ఆగిపోయిందని,ఇప్పుడు ప్రజా ప్రభుత్వం రాగానే ప్రజా నిర్ణయం మేరకు మున్సిపాలిటీకి చర్యలు తీసుకోవడం సంతోషించదగిన విషయమని అన్నారు.ఈ ప్రజా పాలనలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి విషయాలపై ప్రత్యేక చొరవ తీసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్,రావుల మురళి,పోలేపాక నాగరాజు, అయూబ్ ఖాన్,చింతకుంట్ల వెంకన్న,వోలం రమేష్, నరసయ్య,చిన్న వెంకన్న, సురేష్,బిల్యా,రాము, శీను, నేతాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సీ,డిసెంబర్ 11 (తరంగాలు):** దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కడివండి లింగాచారి కవిత దంపతుల కూతురు హారిక-శ్రీకాంత్ ల వివాహ వేడుకలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజు, మండల సీనియర్ నాయకులు ఏరుకొండ కర్ణాకర్, బొమ్మగాని రమేష్, పొగాకు దేవేందర్, మండల యువ నాయకులు పొగాకు విగ్నేష్ గౌడ్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బత్తుల నాగరాజు, ఐలాపురం హైగ్రీవచారి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి,11డిసెంబర్,(తరంగాలు):** అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. రాయపర్తి మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు వజినపల్లి శ్రీనివాస్ ఇటీవల మరణించగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మృతుడి స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి పూలు జల్లి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహ నాయక్,బీ ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బందు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడుతున్న వ్యక్తిని కాపాడిన బ్లుకోట్ పోలీస్



**నర్సింహులపేట డిసెంబర్ 11 తరంగాలు** నర్సింహులపేట మండలంలోని జయపురం గ్రామ నికి చెందిన మధుకర్ అనే యువకుడు వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లుగా కుటుంబ సభ్యులకు ఫోన్ ధ్వారా సమాచారం ఇచ్చాడు.భయభ్రాంతులకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే 100కి డైల్ చేయడంతో సాంకేతికతను ఉపయోగించి మధుకర్ ఉన్న ప్రదేశాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు బ్లుకోట్ పోలీస్ విజయ్.కానిస్టేబుల్ నీ అభినందించిన ఎస్సై సురేష్ మరియు మండల ప్రజలు..

# సంగెం లో సీఎం కప్ మండల్ స్థాయి కబడ్డీ ఆటల పోటీలు



**తరంగాలు/సంగెం**
సీఎం కప్పు మండల స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలు బుధవారం సంగెం మండల్ స్థాయిలో నిర్వహించబడ్డాయి. ఈ కబడ్డీ క్రీడ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రాములు హాజరై ప్రారంభించారు. సీఎం కప్పు ఫైనల్ మ్యాచ్ కి పరిచయ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల్ కాంగ్రెస్ యువజన నాయకులు మెట్టుపల్లి రమేష్, ఆగపాటి రామకృష్ణ హాజరైనారు. ఈ సీఎం కప్పు పురుషులకు కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానం లోహిత, ద్వితీయ స్థానం ఎల్ ఎల్ తండా లు గెలుపొందాయి, మహిళల విభాగంలో ప్రథమ స్థానం లోహిత, ద్వితీయ స్థానం మొండ్రాయి వారు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పిడి పి శ్రీధర్, పి డి ముఖర్జీ, పిడి టి శ్రీనివాస్, పిడి రతన్ సింగ్ రాథోడ్, పీఈటీలు శిరీష, పద్మ, మండల కబడ్డీ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా....

**-కార్యకర్త కుటుంబానికి రెండు లక్షల చెక్కు అందజేసిన**
**-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**రాయపర్తి, 11డిసెంబర్ (తరంగాలు):**
కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.బుధవారం రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో బీఆర్ఎస్ పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అందించారు.మండల కేంద్రానికి చెందిన ఎండి మనసుర్ అనే బిఆర్ఎస్ కార్యకర్త ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడు ఎండి మనసుర్ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉండటం తో రెండు లక్షల రూపాయల చెక్కు మంజురైంది.బీఆర్ఎస్ పార్టీ తరపున మంజూరైన రెండు లక్షల చెక్కును రాయపర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతు దేశంలోనే పార్టీ కార్యకర్తలను కాపాడుకోవటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. ఇటీవల దేవరుప్పులలో నష్టపోయిన రైతుకు 5 లక్షలు,పాలకుర్తి లో మృతి చెందిన శ్రీను కుటుంబానికి 3 లక్షలు ఇచ్చిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహా నాయక్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుదీర్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హత్యా యత్నం కేసులో ఎనమిది మంది నిందితుల అరెస్ట్,రిమాండ్ కు తరలింపు

**-వెల్లడించిన డిఎస్పీ కే శివరాం రెడ్డి**



**నల్గొండ,11డిసెంబర్,తరంగాలు ఆర్సి:**
నల్గొండ మామిడాల గ్రామంలో జరిగిన హత్య ప్రయత్నం కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డిఎస్పీ కే శివరాం రెడ్డి వెల్లడించారు.బుధవారం డిఎస్పీ కే శివరాం రెడ్డి కేసు వివరాలను వెల్లడిస్తూ మామిడాల గ్రామానికి చెందిన గజ్జి లింగయ్య,గజ్జి చంద్రయ్య ఇద్దరు సొంత అన్నదమ్ములు.వారి ఇరువురికీ మధ్య గత కొంత కాలంగా భూమి తగాదాలు నడుస్తున్నాయి,వీరికి తిప్పర్తి మండలం, మామిడాల గ్రామ పరిదిలోని సర్వే నంబర్ 155లోని భూమి విషయంలో లింగయ్య కుటుంబ సభ్యులకు (నిందితులు)చంద్రయ్య కుటుంబ సభ్యులకు (బాధితులకు) చాలా రోజుల నుండి తగాదాలు జరుగుతున్నవి.అట్టి భూమి పంచాయతీ విషయంలో గతంలో పెద్ద మనుషులలో మాట్లాడుకున్నా వినకుండా,పదే పదే ఇరువురి కుటుంబాల సమక్షంలో భూమి కబ్జా కొరకు గొడవలు జరుగుతుండటం వలన నిందితులు,చంద్రయ్య కుటుంబ సభ్యులను చంపి అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొని అవకాశం కోసం ఎదురుచూస్తు ఈనెల 10 వ తేదీన చంద్రయ్య కుటుంబ సభ్యులను వారి పొలం దగ్గర పొలం పనులులలో ఉండగా నిందితులు ముందస్తుగా వేసుకున్న పథకం ప్రకారం చంద్రయ్య భార్య,అతని ముగ్గురు కుమారులు,కోడళ్ళపై కారం చల్లి విచక్షణ రహితంగా గొడ్డళ్ళు,కర్రలతో దాడి చేయగా రక్తపు గాయాలు అయ్యి గట్టిగా కేకలు వేయడంతో ప్రక్క పొలంలో నాటు వేయడానికి వచ్చిన కూలీలు వారి వద్దకు పరుగెత్తుకుంటూ వస్తుండటం గమనించి నిందితులు అక్కడ నుండి పారిపోయారు.గజ్జి శంకర్ తండ్రి చంద్రయ్య ఫిర్యాది మేరకు తిప్పర్తి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశామని తెలిపారు.గాయపడిన వారి వివరాలు గజ్జి శంకర్, గజ్జి సైదులు,గజ్జి రామలింగం,గజ్జి విజయలక్ష్మి,గజ్జి లక్ష్మి కాంతం,గజ్జి సత్తమ్మ తీవ్ర గాయాలతో నల్గొండ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. విచారణ అనంతరం గజ్జి లింగయ్య,గజ్జి పద్మ,గజ్జి శంకర్,గజ్జి గణేశ్,గజ్జి సందీప్, యెర్పుల నాగయ్య, గట్టిగొర్ల లింగస్వామి,జ ఒక్కలి నాగయ్య (8 మందిని ) ను అరెస్టు చేసి వీరి వద్ద నుండి రెండు గొడ్డళ్ళు, నాలుగు కర్రలు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. పొలం పంచాయితీలు,గెట్టు పంచాయితీలు ఉన్నట్లయితే గ్రామ పెద్దల సమక్షంలో సామరస్యంగా లేదా సివిల్ కోర్టు డైరక్షన్ ప్రకారం చేసుకోవాలని,ఎట్టి పరిస్థితులలో కూడా భూమి పై కబ్జా కలిగి ఉన్నవారిని ఎలాంటి కోర్టు ఉత్తర్వులు లేకుండా నేర ఉద్దేశ్యంతో గొడవలకు దిగి చట్టాన్ని అతిక్రమించినట్లయితే సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ హత్య ప్రయత్నం కేసును త్వరితగతిన పూర్తి చేసి ఎనమిది మంది నిందితులను అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచిన, శాలిగౌరారం సిఐ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో తిప్పర్తి ఎస్ఐ బి సాయి ప్రశాంత్, సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ**



**సంగారెడ్డి, 11డిసెంబర్ (తరంగాలు ):**
సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఆకుల మనయ్య కుమారుడు రోహిత్-మనీషా వివాహ వేడుకకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి, 11డిసెంబర్ (తరంగాలు ):**
రాయపర్తి మండలం శివరామపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడియం వెంకటయ్య ఇటీవల కాలుకి చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంకటయ్య ను ఇంటికి వెళ్లి పరామర్శించారు.అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభం





**-వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**





**జనగాం ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు)**
జనగాం లోని డీసీపీ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ తొమ్మిదవ శాఖ బుధవారం జనగాం శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి,వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామికగా నిలుస్తున్నదని అన్నారు.1994 లో ఆవిర్భవించిన ఈ బ్యాంకు ఇప్పటి వరకు 400 కోట్లు టర్నోవర్ పూర్తి చేసుకొని త్వరలో వడ్డేపల్లి నూతన శాఖలు ప్రారంభించనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగం మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున శంకర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ప్రేమ లతా రెడ్డి, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ బ్యాంకు డైరెక్టర్లు తోట సంపత్ కుమార్, వేణుగోపాల్ ముందాడ, వొడితల పవన్ కుమార్, మందా స్వప్న శ్రీనివాస్ సీఈఓ సత్యనారాయణ రావు, బ్యాంకు మేనేజర్ సోమయ్య మరియు బ్యాంకు సిబ్బంది, వ్యాపార ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**ఎస్ఐ మహమ్మద్ గౌస్**



**కొల్చారం 11డిసెంబర్ (తరంగాలు**
అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిస్తే కఠిన చర్యలు తప్పవని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి శివారులో గల రెస్టు రూమ్స్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టు రూమ్స్ కు వచ్చే వారి యొక్క వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని,సీసీ కెమెరాలు యొక్క పనితీరు మెరుగ్గా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ**



**వరంగల్,11డిసెంబర్,తరంగాలు:** చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల డిసెంబర్ 14వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 2వ తరగతి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడునని. ఈ లోక్ అదాలత్ ద్వారా అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్ నందు సత్వర పరిష్కారం పొందవచ్చని తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులు ఉన్నవారు,వారి ఆధార్ కార్డ్ జిరాక్స్,వెహికల్ డాకుమెంట్స్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. అదేవిదంగా డ్రైవింగ్ లైసెన్సు కేసులు ఉన్నవారు, ఆధార్ కార్డ్,మీ సేవ లో లైసెన్సు కొరకు దరఖాస్తు చేసుకున్న రశీదు తీసుకురావాలన్నారు. మైనర్ డ్రైవింగ్ కేసులకు సంబంధించిన కేసులు ఉన్నవారు బర్త్ సర్టిఫికెట్,లేక పదవ తరగతి మెమో ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలని సూచించారు. ఈ లోక్ దాలత్ లో తక్కువ జరిమానాతో క్లోజ్ చేసుకోవచ్చని కాబట్టి ఈ అవకాశాన్ని కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో విద్యతోపాటు క్రీడా రంగానికి పెద్దపీట

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్**





**పర్వతగిరి,11డిసెంబర్,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా పాలనను సాగిస్తూ విద్యా రంగంలో సమూల మార్పులు తెస్తూ,క్రీడా రంగానికి సైతం పెద్దపీట వేసిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మోడల్ పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ క్రీడలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో ముందుండాలని అన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు క్రీడా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్ కు ఎంపికైన క్రీడాకారులకు భారీ ఎత్తున సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ లింగారెడ్డి,మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు,ఆయా పాఠశాలల పీఈటీలు,ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,మాజీ ఎంపీటీసీ సరోజన లచ్చు నాయక్,బండి సాయిలు,బొట్ల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ధర్మ సేవా రత్న అవార్డు కి ఎంపికైన అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాస్



**గోదావరిఖని 11డిసెంబర్ (తరంగాలు):** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ అధ్యక్షులు శ్రీఅయ్యప్ప దాస్ గారికి అరుదైన గౌరవం దక్కింది. మహారాష్ట్ర గవర్నర్ శ్రీరాదాకృష్ణనన్ ఇటీవల ముంబాయ్ లోని శంకరాలయంలో అయ్యప్ప దాస్ కి కి ధర్మ సేవా రత్న అవార్డు ప్రధానం చేశారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ద్వారా తమిళ్నాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర,తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా లలో అనేక ఆధ్యాత్మిక ధర్మ ప్రచారం చేస్తు, గత కొన్ని సంవత్సరాలుగా అన్నదానం పలు రంగాలలో సేవా కార్యక్రమాలు చేపట్టి అయ్యప్ప ధర్మ ప్రచారన్ని ముమ్మరం చేసినందులకి గాను ధర్మ సేవా రత్న అవార్డు దక్కింది అని తెలిపారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ సభ్యులు చల్లా రవీందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సభ్యులు జనగామ తిరుపతి సంయుక్తంగా ధర్మ సేవా రత్న అవార్డు గ్రహీత శ్రీ అయ్యప్ప దాస్ కి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందాలని అకాక్షించారు.

# జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబును అరెస్టు చేయాలి!





**-జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి!!**
**-టీయుడబ్లుజె(ఐ జేయు) ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన**

**సంగారెడ్డి, 11డిసెంబర్ (తరంగాలు):** హైదరాబాదులో జర్నలిస్టులపై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు అతని అనుచరులు భవనశాలపై కట్టని చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజేఐజేయు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి డిమాండ్ చేశారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద బుధవారం పెద్ద ఎత్తున జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. అనంతరం డిఆర్ఓ కు వినతి పత్రం సమర్పించారు. తమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైజల్ అహ్మద్ పిలుపుమేరకు ఆందోళన చేపట్టామని జిల్లా అధ్యక్షుడు యాదగిరి వివరించారు. మోహన్ బాబు కుటుంబ తగాదాలు బయటికి వచ్చినప్పుడు మాత్రమే మీడియా అతని నివాస ప్రాంతానికి చేరుకున్నదని అన్నారు. మీడియాను నియంత్రించే హక్కు ,దాడి చేసే హక్కు మోహన్ బాబుకు గాని ఇతరులకు గాని లేనేలేదని ఆయన అన్నారు. ఇలాంటి దాడుల వల్ల జర్నలిస్టులను భయపెట్టాలని చూస్తే ..సహించేది లేదని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉన్న టీవీ9 జర్నలిస్టు రంజిత్ టీవీ5 వీడియో జర్నలిస్టుపై మోహన్ బాబు దాడికి పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు సమాజ హితానికి పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడికి పాల్పడడం ప్రతి ఒక్కరికి ఫ్యాషన్ గా మారిందని విమర్శించారు మీడియాతో మాట్లాడేటప్పుడు సంయమనంతో వ్యవహరించాల్సింది పోయి నోటి దురుసుతనంతో వ్యవహరించడం కాకుండా భౌతిక దాడులకు దిగడం క్షమించరానిదని అన్నారు. ఇలాంటి దాడులు పున రావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే మోహన్ బాబును, అతని అనుచరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ విచక్షణ కోల్పోయి వ్యవహరించిన మోహన్ బాబుపై ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి రౌడీ లాగా ప్రవర్తించిన మోహన్ బాబును అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపడుతామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.. మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేయాలి..జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి ...అంటూ నినాదాలు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు మమ్మద్ సిద్ధిక్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, బాల ప్రసాద్ యోగానంద రెడ్డి ,రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, మతిన్ ,డేవిడ్, దండు ప్రభు,నాగరాజు గౌడ్, సునీల్, శ్రీరామ్ శేఖర్, శ్రీనివాస్ , పుట్నాల లక్ష్మణ్,ఫోటో జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ఆరి ఫ్, సంతోష్ హరి,శివ , కృష్ణ, పవన్ యూసుఫ్, ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల తరపున పొట్లాడే సిపిఎం పార్టీ సాగర్ నాయుకుడు మాకు కావాలి...





**-సిపిఎం పార్టీ తోనే ఉంటాము సాగరానే మానాయకుడు జక్కలొద్ది గుడిసె వాసులు..**
**-మీడియతో గోడు వెళ్లబుచ్చుకున్న జెక్కలొద్ది గుడిసెవాసులు**
**వరంగల్ ప్రతినిధి తరంగాలు**

**వరంగల్ జిల్లా,11డిసెంబర్ (తరంగాలు):** ఖిలవరంగల్ మండలఓలోని జక్కలొద్ది ప్రాంతం శివారులోగల ప్రభుత్వ భూమిలో గత నాలుగు సంవత్సరాల క్రితం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేలాదిగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న క్రమంలో గుడిసె కోసం వచ్చిన రామ సందీప్, గజ్జ చందు అను ఇద్దరు వ్యక్తులు అసెంబ్లీ ఎలక్షన్ టైమ్ లో బి ఆర్ ఎస్ పార్టీ వాళ్లతో చేతులు కలిపి గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేస్తమని గుడిసెవాసులను నమ్మించి. గుడిసె వాసులతో సిపిఎం నాయకుల మీద అక్రమ కేసులు పెట్టించి, నిర్ధాక్షంగా నిందలు వేసి సిపిఎం నాయకులను గుడిసెల్లోకి రాకుండా చేసారు. ఈ అసెంబ్లీ ఎలక్షన్ లో బి ఆర్ ఎస్ పరాజయం కాగానే ఇదే రామ సందీప్, గజ్జ చందు లు సిపిఐ పార్టీ లో చేరారు అందులో వీరి ఆటలు సాగకపోయేసరికి వెంటనే పార్లమెంట్ ఎలక్షన్ టైమ్ లి కాంగ్రెస్ పార్టీ చెంతన చేరి ఇప్పుడు మేము కాంగ్రెస్ పార్టీ నాయకులం అంటు గుడిసెల్లో అక్రమాలకు పాల్పడుతున్నారు 50 చ :గజాల జాగను 100000/– లక్ష రూపాయల చొప్పున అమ్ముకొని పబ్బం గడుపుతున్నారు. అభివృద్ధి పేరిట జనాల వద్దా వసూళ్లు చేస్తున్నారు ప్రశ్నించిన వారిని వారి అనుచరుల కీ మద్యం తాగించి మగవాళ్ళని కొట్టిస్తున్నారు ఆడవాళ్లను నానా భూతులు తిట్టిస్తున్నారు ఈ ఆగడాలకు తట్టుకోలేక గుడిసెలు వెయంచిన సిపిఎం పార్టీ చెంతకు చేరినట్లు గుడిసెవా సులు తెలిపారు కావున వారు కాంగ్రెస్ పార్టీలో ఇందులో కొనసాగుతుంటే వారిని పార్టీ లో నుండి తొలిగించ గలరని వారు పార్టీ నీ బద్నామ్ చేస్తున్నారని మంత్రివర్యులు కొండ సురేఖ ను వర్ధన్నపేటఎం,ఎల్,ఏ. కె ఆర్ నాగరాజు ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ మార్పులో ఎవరి ప్రమేయం లేదని తెలిపారు మరియు అధికార కాంగ్రెస్ పార్టీ కీ గుడిసెవాసులు ఎలాంటి వ్యతిరేకం కాదని తెలిపారు అధికార కాంగ్రెస్ పార్టీ త్వరగా గుడిసెల్లో కనీస వసతులు ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు. సిపిఎం పార్టీ నాయకత్వం లోనే మాలోతు సాగర్ గారి నాయకత్వంలో ఇక నుండి గుడిసెలు కొనసాగుతాయని తెలిపారు రామ సందీప్ గజ్జి చందు మరియు వారి అనుచరులతో గుడిసెవాసులకు ప్రాణ హాని ఉందని గుడిసెలో ఒక్క ప్రాణం పోయిన ఎవరికైన చిన్న హాని జరిగిన సందీప్ చందు లే పూర్తి బాధ్యత వహించాలని మహిళలు గుడిసెవాసులు కోరారు

# వెంటనే సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**-కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**శేరిలింగంపల్లి 11డిసెంబర్ (తరంగాలు):** ఆల్విన్ కాలనీ 124డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డు లోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, అవసరమగు చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతలలోని నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముంపుకు గురికాకండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, గుడ్ల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, రాజు గౌడ్, ఎ ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాంట్రాక్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# సినీ నటుడు మోహన్ బాబును తక్షణమే అరెస్ట్ చేయాలి






**-మీడియాపై దాడికి నిరసనగా ఖమ్మంలో జర్నలిస్టుల ర్యాలీ సీపీకి ఫిర్యాదు**
**-సినీ నటుడు మోహన్ బాబుది ఉన్మాద చర్య**
**-టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సినీ నటుడు మోహన్ బాబు మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడిన ఘటనలో జర్నలిస్టులు తీవ్ర గాయాలు పాలయ్యారని, దీనికి కారకులైన సినీ నటుడు మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకొని తక్షణమే అరెస్టు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ( టి జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు.మోహన్ బాబుది ఉన్మాద చర్య అని,ఇటువంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా ఉండేందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టియుడబ్ల్యూజే (టీఎజేఎఫ్) హెచ్-143 రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మంలో యూనియన్ సభ్యులు కదంతొక్కారు.టి యు డబ్ల్యు జే (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో నల్ల జెండాల ర్యాలీ నిర్వహించారు.అహంకారపూరితంగా మోహన్ బాబు చేసిన దాడిని నిరసిస్తూ ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి అమరవీరుల స్థూపం మయూరి సెంటర్,పాత బస్టాండ్,మీదుగా జిల్లా పరిషత్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు,నల్ల జెండాల చేతబూనిన టీజేఎఫ్ జర్నలిస్టుల బృందం నాయకులు,జర్నలిస్టు ప్రతినిధులు మోహన్ బాబును తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.అకారణంగా దాడి చేసిన మోహన్ బాబు జర్నలిస్టు సమాజానికి క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకొని మోహన్ బాబు, మోహన్ బాబు అనుచరులు,సెక్యూరిటీ సిబ్బంది మీద కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. డౌన్ డౌన్ మోహన్ బాబు.జర్నలిస్టు మీద దాడి సిగ్గు సిగ్గు అంటూ ఖమ్మం పట్టణంలో భారీ ర్యాలీ కొనసాగించారు.మోహన్ బాబు పై తక్షణం చర్యలు తీసుకోవాలని,లేదంటే ఆందోళనలు,నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని పోలీసులకు,రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ర్యాలీ అనంతరం ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని కలిసి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) పక్షాన జర్నలిస్టు ప్రతినిధులు,నాయకులు ఫిర్యాదు కాపీ అందజేశారు . అకారణంగా జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేశారని. మీడియా ప్రతినిధులను గాయపరిచి అవమానపరిచి, న మోహన్ బాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.జర్నలిస్టులపై దాడులు సరైనది కాదని,ఇటువంటి దాడులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లా పోలీసులు చర్యలు చేపట్టాలని టీయూ డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ కోరారు.ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి,రాష్ట్ర నాయకులు టీన్యూస్ సాంబశివరావు, అడపాల నాగేందర్,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్,జిల్లా ఉపాధ్యక్షులు వెలుగు ప్రశాంత్ రెడ్డి,ఆర్టీవీ ఉదయ్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుద్దేటి రమేష్ బాబు,నగర కార్యదర్శి అమరవరపు కోటేశ్వర్ రావు,ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందలజగదీశ్,ప్రధాన కార్యదర్శి అశోక్,జిల్లా నాయకులు చక్రవర్తి,జానీ పాషా,ముత్యాల కోటేశ్వరరావు,బిక్కీగోపి,జీవన్ రెడ్డి, సాయి,కొరకొప్పుల రాంబాబు,పిన్ని సత్యనారాయణ, హరీష్,గణే,మోహన్, రవి, శ్రీధర్, నర్సింహరావు,నల్లమోతు శ్రీనివాస్, మురళి,పానకాల రావు,రోషి రెడ్డి,సంతోష్,మందుల వెంకటేశ్వర్లు,నాగేష్,మంద వెంకటేశ్వర్లు, రంజాన్, మహిళా జర్నలిస్ట్ రోజా,తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా కస్తూరి సతీష్

**-తొలిసారి బ్యాలెట్ ద్వారా అధ్యక్షున్ని ఎన్నుకున్న నాయి బ్రాహ్మణులు**





**వరంగల్ ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు ):** గ్రేటర్ వరంగల్ నాయి బ్రాహ్మణ సంగం అధ్యక్ష ఎన్నికలు మంగళవారం ఎల్బీ నగర్ లోని కాస్మో ఫంక్షన్ హాల్ లో హడ్ హక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్యాలెట్ ద్వారా నిర్వహించారు. అధ్యక్ష పీఠానికి ముగ్గురు సభ్యులు పోటీపడగ, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం వరకు జరిగిన ఓటింగ్ లో 730 ఓట్లు పోల్ అయ్యాయి. ఇందులో కస్తూరి సతీష్ 388, మామిడాల బాలు 240, మేడిపల్లి కర్ణాకర్ 66, ఓట్లు పడగా 148 ఓట్ల ఆదిత్యతో సమీప ప్రత్యర్థి మామిడాల బాలు పై కస్తూరి సతీష్ విజయం సాధించారు.ఈ ఎన్నికల కార్యక్రమ నిర్వహణ సభ్యులు కొడెపాక రాజేందర్, మేడిపల్లి దశరథం,నాగరాజు, మధు,వేణు తదితరుల ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ భద్రత నడుమ బ్యాలెట్ పత్రాలతో నిర్వహించి గ్రేటర్ వరంగల్ అధ్యక్షులుగా కస్తూరి సతీష్ గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ నలుమూలల నుండి నాయి బ్రాహ్మణ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న పిఎసిఎస్ చైర్మన్ కౌడగాని



**వర్ధన్నపేట ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు):** వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డిసి తండా లో ఏఎంసీ డైరెక్టర్ ఆంగోతు నాను తల్లి ఆంగోతు బిక్కి మంగళవారం సాయంత్రం మృతి చెందింది.విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పిఏసిఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఆంగోతు అరుణతో కలిసి బుధవారం మృతురాలి భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు నాను ను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కీమా నాయక్, భాష, రాజేష్, రాజేందర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపెల్లి గ్రామపంచాయతీకి ఫ్రిజర్ బాక్స్ అందజేత



**వర్ధన్నపేట ప్రతినిధి, 11డిసెంబర్ (తరంగాలు):** వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీకి ఉపాసి అమృతమ్మ రాజయ్య జ్ఞాపకార్థంగా ఫ్రిజర్ బాక్స్ అందజేశారు.కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉపాసి అమృతమ్మ రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు ఉపాసి సంపత్ గ్రామపంచాయతీ కి వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,మాజీ మార్కెట్ ఛైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు చేతులమీదుగా ఫ్రిజర్ బాక్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా,మాజీ మార్కెట్ ఛైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, ఈరన్న,రాజు, రాజయ్య, రాములు, దేవరాజు,రమేష్,తిరుపతి, అంజయ్య,కృష్ణచారి,కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**-ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి**
**-నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి**
**-వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**హైదరాబాద్, 11డిసెంబర్ (తరంగాలు):** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

**-వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్..**



**స్టేషన్ ఘనపూర్,11డిసెంబర్ (తరంగాలు ):** పార్టీలకు సంఘాలకు అతీతంగా ఈనెల 15వ తేదీ ఆదివారం రోజున జనగామ జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ ఫంక్షన్ హాల్ లో మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్ ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ పిలుపు నిచ్చారు. బుధవారం స్టేషన్ ఘనపూర్ మండలకేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు , రాష్ట్ర కార్యదర్శి గాదె సుధాకర్ లతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంఖ్య కలిగిన ఏకైక కులం గా ఉన్నప్పటికీ మాదిగ సామాజిక వర్గం ఐక్యంగా లేకపోవడం వలన అనేక రంగాల్లో అవమానాలు ఎదుర్కొంటూ ఆర్థికంగా రాజకీయంగా నష్ట పోతుందన్నారు.వివిధ పార్టీలలో సంఘాల పేరుతో విడి విడిగా , గుంపులు గుంపులుగా ఉన్న వారందరినీ ఒకే వేదిక మీదకు తీసుకురావడమే లక్ష్యంగా సమావేశాలు ఏర్పాటు చేస్తూ అందరిని కలుపుకొని కమిటీల నిర్మాణం చేస్తుందని తెలిపారు.జనగామ జిల్లాలోని మాదిగలు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆరూరి కార్తీక్, గుర్రం శ్రీను , గుర్రం రాజు, మునిగ ప్రవీణ్, మరుపట్ల దావీదు, నలిమేల చరణ్, గడపకు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# క్విక్ కామర్స్ లోకి అమెజాన్..

## బెంగళూరు నుంచి షురూ..!



దేశీయంగా క్విక్ కామర్స్ బిజినెస్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతున్నది. దీంతో పలు సంస్థలు క్విక్ కామర్స్ సేవలు అందించడానికి సిద్ధం అవుతున్నాయి. ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ సైతం ఈ జాబితాలోకి వచ్చి చేరుతోంది. ఈ నెలాఖరులోగా క్విక్ కామర్స్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు అమెజాన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అమిత్ అగర్వాల్ తెలిపారు. తొలుత బెంగళూరు నగర వాసులకు ఈ సర్వీసులు అందిస్తామన్నారు. క్విక్ కామర్స్ సేవల్లో వెయ్యి నుంచి రెండు వేల ఉత్పత్తులను కస్టమర్లకు డెలివరీ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ పైలట్ ప్రాజెక్టు సక్సెస్ అయితే మున్ముందు ఇతర నగరాలకు క్విక్ కామర్స్ సేవలు విస్తరిస్తామని చెప్పారు. క్విక్ కామర్స్ అంటే.. ఆర్డర్ చేసిన 15 నిమిషాల్లో కస్టమర్లకు డోర్ డెలివరీ చేయడం. ఈ రంగంలోకి అమెజాన్ ఎంటర్ కావడం ఇదే ప్రథమం. వచ్చే ఏడాది క్విక్ కామర్స్ రంగంలోకి ఎంటర్ కావాలని మొదట భావించిన అమెజాన్.. రోజురోజుకు కొత్త సంస్థలు వచ్చి చేరుతుండటంతో తన ప్రయత్నాలు ముమ్మరం చేసింది. క్విక్ కామర్స్ సేవల కోసం అమెజాన్.. ప్రత్యేకంగా సిబ్బంది నియామకం చేపట్టినట్లు సమాచారం. ఇప్పటికే బ్లింకిట్, స్విగ్గీ, జెప్టో, ఫ్లిప్ కార్ట్ కూడా క్విక్ కామర్స్ సేవలు ప్రారంభించాయి. రిలయన్స్, టాటా సన్స్ కూడా ఈ రంగంలోకి ప్రవేశించడానికి సిద్ధం అవుతున్నాయి.

## రుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్స్




దేశీయ స్టాక్ మార్కెట్‌లు వరుసగా రెండో రోజూ ఫ్లాట్‌గా ముగిశాయి. బుధవారం ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన మార్కెట్‌లు రోజంతా తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐలో విక్రయాలు స్టాక్ మార్కెట్ సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 81,568 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. తర్వాత స్వల్ప నష్టాల్లోకి జారుకుని, అనంతరం లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 81,742 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 16 పాయింట్ల లాభంతో 81,526 వద్ద ముగిసింది. నిఫ్టీ 31.75 పాయింట్ల లాభంతో 24,641 వద్ద స్థిరపడింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 84.84 గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్ మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్‌లు లాభపడ్డాయి. జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్‌బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా షేర్స్ నష్టాలు మూటగట్టుకున్నాయి.

# బడ్జెట్‌లో ఐటీ రిలీఫ్?

**-జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశం**

**-రూ.3-7 లక్షల శ్రేణిని కుదించవచ్చన్న అంచనాలు**



రాబోయే బడ్జెట్‌లో మధ్యతరగతి వేతన జీవులకు ఆదాయ పన్ను (ఐటీ) ఊరట లభించే అవకాశాలున్నాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలోనే కొత్త పన్ను విధానంలో ఐటీ రిలీఫ్ చాన్స్ ఉందన్న అంచనాలు వస్తున్నాయి. ప్రస్తుతం పాత, కొత్త పన్ను విధానాలు అమల్లో ఉన్న విషయం తెలిసిందే. అయితే గత కొన్నేండ్లుగా పాత పన్ను విధానంలో పెద్దగా మార్పులు చేయని మోదీ సర్కారు.. కొత్త పన్ను విధానాన్నే సవరిస్తున్నది. ఇందులో భాగంగానే ఈసారి జీరో ట్యాక్స్ శ్లాబును పెంచే అవకాశాలున్నట్టు చెప్తున్నారు.

**ఇదీ సంగతి..**

ఇప్పుడు కొత్త పన్ను విధానంలో రూ.3 లక్షలదాకా వార్షిక ఆదాయం ఉన్నవారికి ఎలాంటి పన్నులూ లేవు. రూ.3-7 లక్షల మధ్య ఉంటే 5 శాతం పడుతున్నది. అయితే దీనికీ సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేటున్నది. కానీ దీంతో సంబంధం లేకుండా రూ.4 లేదా 5 లక్షలదాకా ఎలాంటి పన్నులూ ఉండబోవన్న ప్రకటన ఆర్థిక శాఖ నుంచి రావచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడున్న రూ.3-7 లక్షల శ్లాబును ఆ మేరకు అంటే రూ.4-7 లక్షలు లేదా రూ.5-7 లక్షలకు తగ్గించవచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీ 2025 రద్దు చేయండి!

**-పాక్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ సంచలన వ్యాఖ్యలు**



2025 ఛాంపియన్స్ ట్రోఫీ పై పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్‌లో చర్చనీయాంశమయ్యాయి. అతను ఈ టోర్నమెంట్ జరగకూడదని వ్యాఖ్యానించడమే కాకుండా, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు( ముందుగానే ఈ నిర్ణయాన్ని సూచించాడు. లతీఫ్ మాట్లాడుతూ, భారత జట్టు మ్యాచ్‌ల కోసం పాకిస్థాన్‌కు రావడానికి నిరాకరిస్తున్న భయంకరమైన అవకాశం లేదు అని, బీసీసీఐ చర్యకు ఎదురుగా, పిసిబి ముందుగానే ఛాంపియన్స్ ట్రోఫీని రద్దు చేయాలనే నిర్ణయం తీసుకోవాలి అని సూచించారు. గతంలో క్రికెట్‌లోనూ, ఇతర రంగాల్లోనూ పాకిస్థాన్ బలిపశువుగా మారిందని అన్నారు. భారతదేశానికి భిన్నమైన నిర్ణయం తీసుకుంటే, పాకిస్థాన్ తన గౌరవాన్ని నిలుపుకుంటుందని లతీఫ్ పేర్కొన్నారు. వాస్తవానికి ఈ టోర్నమెంట్ పాకిస్థాన్‌లో నిర్వహించాల్సి ఉంది, అయితే భద్రతా కారణాలను ప్రస్తావిస్తూ భారత క్రికెట్ నియంత్రణ మండలి తమ జట్టును పాకిస్తాన్‌కు పంపించడాన్ని తిరస్కరించింది. ఐసిసి హైబ్రిడ్ మోడల్‌ని ప్రతిపాదిస్తూ, భారత్ తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడాలని సూచించింది, మిగిలిన టోర్నమెంట్ పాకిస్థాన్‌లో జరుగుతుంది. ఐసిసి, బీసీసీఐకి అనుకూలంగా వ్యవహరించడం వల్లే పాకిస్థాన్ నష్టపోతుందని లతీఫ్ భావించాడు. ఒకసారి పిసిబి ఘాటైన నిర్ణయం తీసుకుంటే, అది క్రికెట్ సమాజానికి బలమైన సంకేతంగా నిలుస్తుంది అని, భవిష్యత్తులో మరింత గౌరవాన్ని తీసుకొస్తుంది అని లతీఫ్ అన్నారు. అయితే ఈరోజున ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ గురించి ఒక నిర్ణయం తీసుకోనుంది. పిసిబి హైబ్రిడ్ మోడల్‌కి ఇప్పటికే అంగీకరించింది, భవిష్యత్‌లో అటువంటి మోడల్స్‌కు సంబంధించి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతోంది. ఈ మొత్తం పరిణామం క్రికెట్ ప్రపంచంలో పాకిస్థాన్, భారత్ మధ్య ఉన్న రాజకీయ విభేదాలపై కొత్త చర్చను తెరపైకి తెచ్చింది. రషీద్ లతీఫ్ వ్యాఖ్యలు, ఈ టోర్నమెంట్‌పై ముందస్తు నిర్ణయం తీసుకోవడం అవసరం అన్నదాని మీద గట్టి దృష్టిని ఆకర్షించింది.

# టాప్-30లో చోటు కోల్పోయిన రోహిత్ శర్మ



ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదు టెస్టుల సిరీస్‌లో భారత బ్యాటర్లు పెద్ద స్కోర్లు చేయడంలో విఫలమయ్యారు. ముఖ్యంగా రోహిత్ శర్మ,విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులు అంచనాలను అందుకోలేకపోయారు, దీని ప్రభావం వారి ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌పై స్పష్టంగా కనిపించింది. తాజా ర్యాంకింగ్స్ ప్రకారం,రోహిత్ శర్మ టాప్-30లో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఆరు స్థానాలు దిగజారి 31వ స్థానానికి చేరుకున్నాడు. విరాట్ కోహ్లీ ఐదు స్థానాలు కోల్పోయి 20వ ర్యాంక్‌లో నిలిచాడు. యశస్వి జైస్వాల్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, రిషభ్ పంత్ మూడు స్థానాలు దిగజారి 9వ ర్యాంక్‌కు పడిపోయాడు. శుభ్‌మన్ గిల్ ఒకస్థానం మెరుగుపరుచుకుని 17వ ర్యాంక్‌లో నిలిచాడు, అయితే నితీశ్ కుమార్ రెడ్డి ఆరు స్థానాలు ఎగబాకి 69వ స్థానాన్ని సాధించాడు. ఇంగ్లాండ్ యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (898) ఒక్క పాయింట్ తేడాతో జో రూట్ (897)ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని చేపట్టాడు. భారత్‌తో పింక్ టెస్టులో అద్భుతమైన శతకం బాదిన ఆస్ట్రేలియా బ్యాటర్ ట్రావిస్ హెడ్ టాప్-10లో చేరాడు. అతను ఆరు స్థానాలు ఎగబాకి ఐదో స్థానంలో నిలిచాడు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు, కాగా అశ్విన్ ఒక స్థానం డౌన్ ఐదులో, రవీంద్ర జడేజా ఆరో స్థానంలో ఉన్నాడు. ఆల్‌రౌండర్ల విభాగంలో పెద్దగా మార్పులు జరగలేదు. ఇక, ఆసీస్, భారత్ మధ్య మూడో టెస్టు డిసెంబరు 14న గబ్బా స్టేడియం వేదికగా ప్రారంభంకానుంది.

# స్పోర్ట్స్

## బంగ్లాదేశ్‌పై వెస్టిండీస్ ఘన విజయం

**రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో విజయం**



వార్నర్ పార్క్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలో వెస్టిండీస్ ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. బంగ్లాదేశ్‌పై 2014 నుంచి వెస్టిండీస్ వన్డే సిరీస్ గెలవడం ఇదే ప్రథమం. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి దశాబ్దం తర్వాత బంగ్లాపై వన్డే సిరీస్ విజయాన్ని అందుకుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు విండీస్ వరుసగా 11 వన్డేలు ఓడిపోవడం గమనార్హం. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌటైంది. మహ్మదుల్లా (62బీ 92 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), తంజిద్ హసన్ (46బీ 33 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు), తంజిమ్ హసన్ షకిబ్ (45బీ 62 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) పరుగులు చేశారు. విండీస్ బౌలర్లలో జేడెన్ సీల్స్ నాలుగు (4/22) వికెట్లు పడగొట్టాడు. మొటియ్ రెండు (2/36), మిండ్లే (1/45), షెఫార్డ్ (1/50), గ్రీవ్స్ (1/44), రోస్టన్ ఛేజ్ (1/18) తలో వికెట్ తీశారు. బంగ్లాదేశ్ 117 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ మహ్మదుల్లా-తంజిమ్ హసన్ షకిబ్ ఎనిమిదో వికెట్‌కు 92 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వన్డేల్లో బంగ్లాదేశ్‌కు ఎనిమిదో వికెట్‌కు ఇదే అత్యుత్తమ భాగస్వామ్యం. కాగా, అనంతరం ఛేదనకు దిగిన వెస్టిండీస్ 36.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్ బ్రాండన్ కింగ్ (82బీ 76 బంతుల్లో, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) చెలరేగాడు. ఎవిన్ లూయిస్ (49బీ 62 బంతుల్లో, 2 ఫోర్లు, 4 సిక్సర్లు), కార్టీ (45బీ 47 బంతుల్లో, 7 ఫోర్లు) రాణించారు. షై హోప్ (17 నాటౌట్‌బీ 21 బంతుల్లో, 1 ఫోర్, 1 సిక్సర్), రూథర్‌ఫర్డ్ (24 నాటౌట్‌బీ 15 బంతుల్లో, 1 ఫోర్, 2 సిక్సర్లు) జట్టును విజయతీరాలకు చేర్చాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో నహిద్ రాణా (1/36), రిషద్ హొస్సేన్ (1/53), అఫిఫ్ హొస్సేన్ (1/12) తలో వికెట్ తీశారు. కాగా, సిరీస్‌లో మిగిలిన నామమాత్రపు వన్డే గురువారం జరగనుంది.



# తలైవా బర్త్‌డే స్పెషల్.. రజనీ అభిమానులకు డబుల్ ట్రీట్

ఇండియన్ సూపర్ స్టార్ రజనీకాంత్ తన 74వ పుట్టినరోజు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. మరోవైపు సినిమా ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకోబోతున్నాడు. ఇదిలావుంటే ఆయన బర్త్‌డే కోసం అభిమానులు ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'వెట్టాయన్' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న తలైవా ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ సినిమాను సన్ పిక్చర్స్ నిర్మిస్తుండగా.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కట్టుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. గోల్డ్ స్మగ్లింగ్‌కు సంబంధించిన కథాంశంగా ఈ చిత్రం రూపొందుతుండగా ఇప్పటికే విడుదలైన ప్రోమో ఆకట్టుకుంటుంది.అయితే ఈ సినిమా నుంచి తలైవా బర్త్ డే కానుకగా.. రిలీజ్ డేట్‌తో పాటు స్పెషల్ గ్లింప్స్ వదలనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై ఈరోజు రాత్రి క్లారిటీ రానుంది. మరోవైపు తలైవా నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'జైలర్'. గతేడాది ప్రేక్షకుల ముందుకు వచ్చి ఈ చిత్రం రూ.600 కోట్లకు పైగా వసూలు చేసింది. సన్ పిక్చర్స్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాకు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సినిమా రెండో భాగానికి కూడా నెల్సన్ దర్శకత్వం వహించనున్నాడు. అయితే ఈ మూవీ అనౌన్స్‌మెంట్‌ను కూడా తలైవా బర్త్‌డే రోజు ప్లాన్ చేసినట్లు తెలుస్తుంది. దీంతో రజనీ అభిమానులు రెట్టింపు ఆనందంలో ఉన్నారు.

# పెళ్లికి సిద్ధమైన సమంత

## 2025 ప్రేమించే భాగస్వామి అంటూ పోస్టు

స్టార్ నటి సమంతతో విడాకుల అనంతరం అక్కినేని నాగచైతన్య రెండో వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. గతవారం శోభితతో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ నేపథ్యంలో సమంత సైతం మరో పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు సామ్ షేర్ చేసిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. 2025లో నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని, పిల్లల్ని కోరుకుంటున్నట్లు ఆ పోస్ట్‌లో ఉంది. వృషభ, కన్య, మకర రాశి వారు 2025లో వీటిని పొందే అవకాశం ఎక్కువగా ఉంది అంటూ సామ్ ఓ పోస్ట్ తన ఇన్‌స్టాలో షేర్ చేశారు. ఆ పోస్ట్‌లో 2025 ఏడాదిలో ఈ మూడు రాశుల వారికి ఎలా ఉందో తెలియజెప్పే జాబితాను పంచుకుంది. ఈ మూడు రాశుల వారు వచ్చే ఏడాది బిజీబిజీగా గడుపుతారని సామ్ షేర్ చేసిన జాబితాలో ఉంది. అంతేకాదు ఈ రాశుల వారు వృత్తిపరంగా మెరుగుపడతారని, బాగా డబ్బులు సంపాదిస్తారని కూడా ఉంది. ఇంకా నమ్మకం, ప్రేమను అందించే భాగస్వామిని పొందుతారట. పిల్లల్ని కూడా పొందుతారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న లక్ష్యాలను కూడా పూర్తి చేస్తారట. ఆదాయ మార్గాలు పెంచుకోవడం, మరిన్ని అవకాశాలు సొంతం చేసుకుని మానసికంగా, శారీరకంగా బలంగా ఉంటారని అందులో ఉంది. ఇందులో ఉన్నవన్నీ జరగాలని కోరుకుంటున్నట్లు సామ్ ఈ సందర్భంగా తెలిపారు.




# అందాల నిధి అడవి కాచిన వెన్నెల..

నెక్స్ట్ ఇయర్ బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలతో ఆడియన్స్ కి హాలో చెప్పడానికి రెడీ అవుతున్నారు నిధి అగర్వాల్. అవి రెండూ కూడా రీజినల్ సినిమాలు కాదు.. ప్యాన్ ఇండియా రేంజ్లో పాపులర్ అయిన మూవీసే.ఎన్నాళ్లుగానో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్న నిధి అగర్వాల్‌కీ, ఈ రెండు మూవీస్ ఎంత ప్లస్ అవుతాయి.? నిధి అగర్వాల్ గురించి మాట్లాడుకోవాలంటే ఫస్ట్ గుర్తొచ్చే సాంగ్ ఇదే.ఇస్మార్ట్ శంకర్‌లో దిమ్మాక్ ఖరాబ్ అంటూ దుమ్మురేపిన పాటే. తెలుగులో అడపాదడపా సినిమాలు చేసినా క్రేజీ ప్రాజెక్టుల్లోనే మింగిల్ అవుతున్నారు ఈ బ్యూటీ.ఎందుకలా అని అడిగితే.. అన్నీ సినిమాలూ ఒప్పుకోవడం నాకు ఇష్టం ఉండదు. మంచి ప్రాజెక్టులను చూసి సెలక్ట్ చేసుకుంటూ ఉంటా అనే ఆన్సర్ ఇస్తున్నారు నిధి.ఎందుకలా అని అడిగితే.. అన్నీ సినిమాలూ ఒప్పుకోవడం నాకు ఇష్టం ఉండదు. మంచి ప్రాజెక్టులను చూసి సెలక్ట్ చేసుకుంటూ ఉంటా అనే ఆన్సర్ ఇస్తున్నారు నిధి.ఈ ఏడాది నిధి నటించిన ఒక్క సినిమా కూడా రిలీజ్ కాలేదు. అయితేనేం.. బేఫికర్‌గా ఉంటాను. ఎందుకంటే నెక్స్ట్ ఇయర్ నేను చేసిన రెండు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ మిమ్మల్ని పలకరించడానికి రెడీ అవుతున్నాయన్నది నిధి మాట.అందులో ఒకటి డార్లింగ్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్. రాజాసాబ్‌లో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఇద్దరు నాయికలు. అటు పవర్‌స్టార్ హరిహరవీరమల్లులోనూ ఇద్దరు నాయికలు. కమర్షియల్ సినిమాల్లో ఎంత మంది హీరోయిన్లున్నారన్నది ఎప్పుడూ పట్టించుకోకూడదు.మన రోల్ ఏంటనే విషయంలో క్లారిటీ ఉంటే చాలు అని ఓపెన్ అయ్యారు ఈ బ్యూటీ. ప్యాన్ ఇండియా స్టార్‌తోనూ, పవన్ స్టార్‌తోనూ అవకాశం వచ్చినప్పుడు ఇలాంటి లెక్కలేసుకుంటూ కూర్చుంటే ఎలా.. అనే ఒపీనియన్ వినిపిస్తోంది అమ్మణి మాటల్లో.



# అస్సలు తగ్గేదేలే.. పుష్ప 2 ది రూల్‌పై వెంకటేశ్ రివ్యూ ఇదే

అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం రికార్డ్ వసూళ్లతో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తున్నాడు పుష్పరాజ్. ఇప్పటికే సెలబ్రిటీలు ఈ సినిమాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా వెంకటేశ్ పుష్ప 2పై రివ్యూ ఇచ్చాడు.రుములాంటి మరిచిపోలేని పర్‌ఫార్మెన్స్.. అల్లుఅర్జున్.. స్క్రీన్‌పై నా దృష్టిని మీ నుండి పక్కకు తిప్పుకోలేకపోయాను. దేశవ్యాప్తంగా ప్రతీఒక్కరూ సినిమాను వేడుకగా జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉంది. రష్మిక మీరు అసాధారణంగా కనిపించారు. సూపర్ సక్సెస్ అందుకున్న సుకుమార్, డీఎస్పీ, పుష్ప ది రూల్ టీమ్‌కు శుభాకాంక్షలు.. అస్సలు తగ్గే లే.. అంటూ ట్వీట్ చేశాడు వెంకటేశ్. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే నైజాం ఏరియాలో ఆర్ఆర్ఆర్ మార్జిన్‌ను అధిగమించేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే. మరోవైపు షారుక్ ఖాన్ జవాన్ ఫస్ట్ డే రికార్డును కూడా అధిగమించేసింది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన ఈ సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**